SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం విజయవాడ గురువారం 23-12-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 259 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

అభివృద్ధిస్థాయి తగ్గకుండా అరికట్టేందుకు పంచసూత్రక కార్యక్రమం

చతుర్థ ప్రణాళిక లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ప్రణాళికాసంఘాల ప్రతిపాదన

ధరల స్థిరీకరణ, పాదప. ఆర్థిక కరశిక్షణ అధికోత్పత్తి అవసరమని సుబ్రహ్మణ్యం హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 :

ఆర్థిక వ్యవస్థలో తీర్చిదిద్ది అభివృద్ధి రేటు తగ్గుదలను నిరోధించేందుకు, ప్రణాళికాసంఘం, ప్రభుత్వం దేశానికి ఐదు అంశాలతో కూడిన అత్యవసరం కార్యక్రమాన్ని నేడు సూచించాయి.

భారీఎత్తున కాందిశీకులరాకవల్ల నాలుగవ పంచవర్ష ప్రణాళిక ఇదివరకే అనేక వత్తిడులకు లోనైంది. పాకిస్తాన్ ఇటీవల సాగించిన యుద్ధం మూలంగా ఉత్పన్నమైన ఆనిశ్చయ పరిస్థితులు, సవాళ్లతో కూడిన నూతన దశలో అది (ప్రణాళిక) ఈ నాడు ప్రవేశించింది.

ప్రణాళిక మధ్యంతర మదింపును గూర్చి ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పార్లమెంటుకు నేడు ఒక పత్రం సమర్పించారు. నూతన పరిస్థితులను నిలకడగా ఉంచేందుకు, స్వయం పోషకత్వాన్ని సాధించేందుకు, అత్యవసరంగాని వస్తువుల దిగుమతుల్ని అదుపు చేయడంతోపాటు అధికోత్పత్తిని సాధించేందుకు, హెచ్చుపును మరింత కట్టుదిట్టంగా సమీకరించేందుకు, రాష్ట్రం ఆర్థిక సంబంధమైన క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేట్లు చూచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రణాళికా మంత్రి ఈ కార్యక్రమాన్ని రూపొందించడంలో దేశ రక్షణ కృషి అవసరాలను, నూతనంగా ఆవిర్భవించిన బంగ్లాదేశ్‌కు చేయవలసిన సహాయాన్ని, ప్రణాళికలో అతి ముఖ్యమైన లక్ష్యాల సాంఘిక న్యాయంతో పాటు వెనువేరేటట్లు చూడవలసిన అవసరాలను, సహాయం చేస్తున్న కొన్ని దేశాల దృక్పథాలలో వస్తున్న మార్పులను కూడా దృష్టిలో ఉంచుకున్నారు. ఈ అంశాలన్నీ భారతదేశం ఆర్థిక, భౌతిక వనరులపైన, మనుష్య సంపదపైన, విదేశీ ద్రవ్య వనరులపైన అదనపు భారం వేశాయి.

ఈ పరిస్థితులదృష్ట్యా ప్రస్తుత ప్రణాళిక మిగతా కాలంలో వుండగల అవకాశాలను గూర్చి ఒక మౌస్తరుగా విస్పష్టమైన చిత్రాన్ని ఈ దశలో ఇవ్వడం ఈ దశలో వాస్తవికతకు అనుగుణమైన విషయం కాదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

అలాంటి చిత్రం ఒక వంక ఈ కొత్త సమస్యను ఎదుర్కొనగలిగడమేకాక, ప్రజల అవసరాలను ఇతోధికంగా తీర్చేందుకు ప్రణాళిక పునర్వ్యవస్థీకరణకు కూడా అవకాశం ఇవ్వాలన్నారు.

1970—71 సంవత్సరంలో వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు సాధించినప్పటికీ— ఋతువులన్నీ అనుకూలంగా ఉండటం ఇందుకు కొంతవరకు కారణం— వర్షాభావాలు, గనులు, సేవలు, రవాణా కమ్యూనికేషన్ నడుపడాలాలు మొదలైన సెక్టరు రంగాలలో ప్రణాళిక లక్ష్యాలు పూర్తిగా నెరవేరక తక్కువలు వచ్చినట్లు, పత్రం పేర్కొన్నది. ప్రణాళికలో ఈపెట్టి సాలుసరి అభివృద్ధి

(మిగతా 4 వ పేజీలో)

ఇస్లామాబాదులో భారత దౌత్యకార్యాలయ సిబ్బంది వారి కుటుంబాలు 20 వ తేదీన స్పెస్ విమానంలో ఢిల్లీ వచ్చారు. ఎడమ నుంచి 3 వ వ్యక్తి ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషనర్ శ్రీ అటల్.

1971.....యుద్ధానంతరం పాకిస్తాన్‌కి ఒకబోట.....

"ఇంకా ఏడ్చావంటే 'నాట్' విమానం వచ్చేస్తుందిదా గత్త!"

సమితి ప్రధానకార్యదర్శిగా కుర్ట్ వాల్డ్ హీమ్ ఎన్నిక

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 22 :

ఐక్యరాజ్యసమితి నూతన ప్రధానకార్యదర్శిగా ఆస్ట్రియాకు చెందిన డాక్టర్ కుర్ట్ వాల్డ్ హీమ్‌ను భద్రతా మండలి నిన్ననియమించింది. సమితి ప్రధానకార్యదర్శిపదవికి డాక్టర్ వాల్డ్‌హీమ్ అభ్యర్థిత్వానికి అనుకూలం 11 వోట్లు, వ్యతిరేకంగా ఒక వోటు వచ్చినవి ముగ్గురు వోటింగ్‌లో పాల్గొనలేదు.

53 సంవత్సరాల వయస్సు గల హీమ్ గత శుక్రవారం ఈ పదవికి ఓటింగ్ ప్రారంభమయినప్పటి నుంచి పోటీలో ఉన్నారు కాని ఇంతవరకు ఆయన అభ్యర్థిత్వం వీటో చేయబడుతూ వచ్చింది.

ఈ సంవత్సరాంతంలో పదవీ కాలం ముగిసే ఉథాంట్ స్థానంలో సమితి ప్రధాన కార్యదర్శిగా శ్రీ వాల్డ్‌హీమ్‌ను సర్వప్రతినిధి సభ నేడో, లేకపోతే రేపో నియామకం చేయగలదు.

నిన్న ఖండలి మూడవసారి ఈ సమస్య పరిశీలనకు సమావేశమయినప్పుడు ఈ ఫలితం కలుగడం చాలా ఆశ్చర్యం కలిగించింది. ప్రతినిధులు రహస్యసమావేశం ఫలితం నిరాశాజనకంగా ఉండగలదని ఆస్ట్రియా ప్రతినిధి అభ్యర్థిత్వానికి చైనా వీటో చేయగలదని భావిస్తూ వచ్చారు.

సమితిలో ఆస్ట్రియా ప్రతినిధి అయిన డాక్టర్ వాల్డ్ హీమ్ లోగడ ఆస్ట్రియా విదేశాంగ మంత్రిగా కొంత కాలం ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రియా అభ్యర్థి పదవికి జరిగిన ఎన్నికలో ఆయన కొద్ది ఓట్ల తేడాలో ఓడిపోయారు.

అయితే వాస్తవంగా డాక్టర్ వాల్డ్‌హీమ్ అర్జెంటీనా ప్రతినిధి అభ్యర్థిత్వాన్ని రష్యా వీటో చేసింది లోబిసినాకు 12 ఓట్లు అనుకూలంగానూ, 3 ఓట్లు వ్యతిరేకంగాను వచ్చినవి.

సిరియా ప్రతినిధి మాస్కాతో జరిగిన 9 ఓట్లు వచ్చాయి. కాని ఆయనను వ్యతిరేకంగా పడిన 5 ఓట్లలో ఒకటి వీటో చేయబడిన ఓటు.

డాక్టర్ వాల్డ్‌హీమ్ అభ్యర్థిత్వంపై జరిగిన ఓటింగ్‌లో ఫ్రెంచి, చైనాలు పాల్గొనలేదని అభిజ్ఞ వర్గాలవారన్నారు.

మండలి సమావేశానంతరం విలేకరులకు అధికార ప్రకటనలో ఇలా పేర్కొనబడింది : ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పదవికి అభ్యర్థిని సిఫార్సు చేసే సమస్యను భద్రతా మండలి పరిశీలించిన తర్వాత, సమితి ప్రధాన కార్యదర్శిగా శ్రీ కుర్ట్‌వాల్డ్‌హీమ్‌ను నియమించవచ్చునని సర్వప్రతినిధి సభకు సిఫార్సు చేస్తున్నది.

సమితి మొదటి ప్రధాన కార్యదర్శి నార్వేకు చెందిన శ్రీ ట్రిగ్వెలీ, రెండవవారు స్వీడన్‌కు చెందిన డాగ్ హేమర్‌షెల్డ్. 1961లో విమాన ప్రమాదంలో మరణించిన డాగ్‌హేమర్‌షెల్డ్ స్థానంలో ఉథాంట్ నియమితులయ్యారు. ఇప్పుడు ఉథాంట్ వారసునిగా డాక్టర్ కుర్ట్ వాల్డ్‌హీమ్ నియమితులయ్యారు. సమితిలో ఆస్ట్రియా సభ్యత్వం పొందినప్పటి నుండి కూడా డాక్టర్ వాల్డ్‌హీమ్ సమితిలో తమ దేశ ప్రతినిధి వర్గం సభ్యుడుగా ఉంటూ వచ్చారు.

ఆయన దాదాపు ఎనిమిది సంవత్సరాలుగా సమితిలో తమదేశ ప్రతినిధిగా ఉంటూ, సమితికి సంబంధించి విస్తృత పరిజ్ఞానం సంపాదించారు. ఆస్ట్రియా నుంచి విదేశీ ఆక్రమిత సేనలన్నీ వైదొలగడానికి బాధ్యుడైన మంత్రి పనిచేయడంలో ఆయన సమితికి వెళ్లారు. 1955 డిసెంబరులో ఆక్రమిత సేనలు వైదొలగడం తర్వాత ఆస్ట్రియా సమితిలో స్థిరం పొందినది. డాక్టర్ వాల్డ్ హీమ్ శాశ్వత ప్రతినిధి అయ్యారు.

గత ఏడు సంవత్సరాలలోను 1968 నుంచి ఆయన దేశంలో డాక్టర్ జోసెఫ్ క్లాస్ ప్రభుత్వంలో 1970 వరకు విదేశాల మంత్రిగా పనిచేసినప్పుడు 1971లో ఆస్ట్రియా అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు మాత్రం ఆయన సమితిలో ప్రతినిధిగా లేరు.

ధరలు పెరగకుండా వాటిని స్థిరీకరించే విషయంలో ప్రభుత్వం సర్వప్రయత్నాలు చేస్తుంది అధిక లాభార్జనాపరులు, దొంగనిలవలు చేసే వ్యాపారులు, బ్లాక్—మార్కెటుదారులు తదితర అసాంఘిక శక్తులను అలికటినంగా అణచివేయడం జరుగుతుంది.

— పి. వి. నరసింహారావు
(ముఖ్యమంత్రి)

భారత ఉపఖండంలో సుస్థిర యుద్ధ విరమణ: మండలి విజ్ఞప్తి

ఉపఖండంలో ఉద్రిక్తతకు దారితీసే చర్యలు గైకొనరాదని సభ్య దేశాలను కోరుతూ తీర్మానం : రష్యా, పోలెండ్‌లు వోటింగ్‌లో పాల్గొనని స్థితి

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 22 :

ఆవరణ సాధ్యమయినంత త్వరలో సేనల ఉపసంహరణ జరిగేవరకు భారత ఉపఖండంలో పోరాటం జరిగే అన్ని ప్రాంతాలలోను సుస్థిరమైన యుద్ధ విరమణ, కాల్పుల విరమణ జరగాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి నేడొక తీర్మానం ఆమోదించింది.

భారత—పాకిస్తాన్ ప్రతినిధులలో విస్తృతంగా సంప్రదింపులు జరిపిన అనంతరం రూపొందించబడిన ఈ తీర్మానం ఉపఖండంలో పరిస్థితిని ఉద్రిక్తం చేసే చర్యలు, తీసుకోరాదని సభ్యదేశాలకు విజ్ఞప్తి చేస్తూ మానవతా సంబంధమైన సమస్యల పరిష్కారానికి తన పలుకుబడిని వినియోగించడానికి అవసరమైతే ప్రత్యేక ప్రతినిధిని ఏర్పాటుచేయడానికి సమితి ప్రధాన కార్యదర్శికి అధికారం ఇచ్చింది.

సోవియెట్ యూనియన్, పోలెండ్‌లు ఈ తీర్మానంపై వోటింగ్‌లో పాల్గొనలేదు. యుద్ధ విరమణ, తమతమ భూభాగాలకు సేనల ఉపసంహరణను కోరుతూ సర్వ ప్రతినిధి సభ తీర్మానాన్ని తిరగదోడడానికి భవిష్యత్తులో ప్రయత్నించిన పక్షంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయుగలిగేందుకు పిలుగావారు ఈ వోటింగ్‌లో పాల్గొనలేదన్న విషయం దీనివల్ల సూచింపబడుతున్నది. పాకిస్తాన్ అధ్యక్షుడు అల్బుకర్ అలీభుట్టో బంగ్లాదేశ్ విషయమై తన మొదటి ప్రసంగంలో చేసిన ప్రకటనను రష్యా ప్రతినిధి జాకబ్ మాలిక్ విమర్శించారు.

చైనా తీర్మానానికి అనుకూలంగా వోటు చేసింది కాని, తీర్మానంపట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. మూడు గంటలసేపు తీర్మానంపై జరిగిన చర్చలో సభ్యుల ప్రసంగాలు చాలా ఉపశమన ధోరణిలో ఉన్నవి. ద్వైపాక్షిక చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని పొరుగు దేశాలు కోరినవి.

అమెరికా ప్రతినిధి శ్రీ జార్జి బుష్‌క్లుప్తంగా మాట్లాడుతూ, ఈ తీర్మానం ఉపఖండంలో ప్రజల బాధలను ఉపశమింప చేయగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌ను దురాక్రమణదారుగా విమర్శిస్తూ ఆయన లోగడ చేసిన ప్రసంగాలకు ఇది విరుద్ధంగా ఉన్నది. రక్త సంబంధం గల సోదరులవలె, కష్టనష్టాలున్న దోరణిలో తమ సమస్యలు పరిష్కరించుకోవాలని భారత్—పాకిస్తాన్‌లకు బుద్ధి యంలు విజ్ఞప్తి చేసినవి.

శ్రీ స్వరన్‌సింగ్ ప్రసంగం

భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో తన సేనలను ఉంచే హక్కు పాకిస్తాన్‌కు ఇక ఎంత మాత్రం లేదని, బంగ్లాదేశ్‌లో బల ప్రయోగం ద్వారా మళ్లీ ప్రవేశించడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తే, శాంతి, సుస్థిరతలకు ముప్పు వాటిల్ల గలదని, స్పష్టం చేశారు. ఇది అంతర్జాతీయ సమాజం విస్మరించ జాలని వాస్తవ పరిస్థితి అని ఆయన అన్నారు.

ఉపఖండంలోని మూడు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్తాన్, భారత్‌లు శాంతి ఆచారం రంభ విధి తోడ్పడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఉపఖండంలో మూడు దేశాలను సరిచేసి శ్రీస్వరన్‌సింగ్ చేసిన ప్రస్తావన పాకిస్తాన్ ప్రతినిధి ఆగ్రహానికి లోనం కలిగించింది. సైనిక మార్గాల ద్వారా పాకిస్తాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసిందని ఆయన ఆరోపించారు.

సమితి సభ్య ప్రతినిధి ఆమోదించిన తీర్మానాన్ని పాకిస్తాన్ ప్రతినిధి తప్పుగా వ్యాఖ్యానించినట్లు ప్రెసిడెన్షియల్ పత్రిక మంత్రి ఎర్రగా సమాచార శాఖ మంత్రిగా ఉంటారు.)

షేక్ ముజిబుర్‌రెహ్మాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం మార్చి 25 వ తేదీన, అంటే పాకిస్తాన్ సైన్యం తూర్పు బెంగాల్‌పై దాడి చేసిన రోజున అరెస్టు చేసి జైలులో నిర్బంధించింది. దేశద్రోహ నేరానికి షేక్‌పై విచారణ కూడా జరిపించింది.

(మిగతా 4 వ పేజీలో)

షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు గృహ నిర్బంధం: కారాగారం నుంచి విడుదల

తూర్పు పాక్ సమస్యా పరిష్కారానికి ఇది తొలి చర్యగా అధ్యక్షుడు భుట్టో ప్రకటన

ఇస్లామాబాద్, డిసెంబర్ 22 :

షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను తాను గృహనిర్బంధంలో వుంచడం "తూర్పుపాకిస్తాన్ సమస్య నిజమైన పరిష్కారానికి తొలి చర్యగా" అధ్యక్షుడు జెడ్. ఎ. భుట్టో నేడు విలేఖరులకు చెప్పారు.

షేక్ ముజిబుర్‌ను దేశ ద్రోహం, ఆరుగురు బాటు నేరాల కింద విచారించడం జరిగిందని కాని శిక్ష మాత్రము ఇంకా రాలేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

షేక్ ముజిబుర్ ప్రస్తుతం లయల్పుర్ రోడ్ జైలులో ఉన్నారని భావించబడుతున్నది. ఆయనను ఆ జైలునుంచి మార్చివేయడం ఆలస్యమే ఎరుగుతుందని శ్రీ భుట్టో చెప్పారేకాని, ఎక్కడ ఉంచడం చింత వెల్లడించలేదు.

కాని ఆ తర్వాత రావల్పిండినుంచి రాయిటర్, ఎ. ఎఫ్. పి. విలేఖరులుసంపిన వార్తలలో షేక్ ముజిబుర్‌ను అప్పుడే జైలునుంచి విడుదల చేసి, గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఉంది.

పెకింగ్—మాస్కో యాత్రకు భుట్టో సంకల్పం

త్వరలో తాను పెకింగ్, మాస్కోలను సందర్శించనున్నట్లు అధ్యక్షుడు భుట్టో నేడు విలేఖరులకు చెప్పారు. అయితే తూర్పు పాకిస్తాన్ సమస్య పరిష్కారమయ్యేలోగా మాత్రం ఈ పర్యటన జరుగదన్నారు. త్వరలోనే పెక్కు దేశాలను త్వరితంగా తాను సందర్శించి రాదలుస్తున్నట్లుగా కూడా భుట్టో సూచించారు.

షేక్ ముజిబుర్ రెహ్మాన్ తనను తాను ముందుగా పరిష్కారం చేయవలసినట్లు బంగ్లాదేశ్‌లో పరిష్కారం ఎంతవరకు సాధ్యమో తెలుసుకోవలసిన్నట్లు, భారత్ మరి ప్రమేయం వ్యవహారం కూడా తెల్సుకొనవలసిన్నట్లు చెప్పారు. ఆ తరువాత కాని పెకింగ్ మాస్కోలలో సమగ్రమైన చర్చలు తాను జరుపవలసిన్నారు.

'భారత దురాక్రమణ ఆగినంతవరకు' ఏలాంటి ఒప్పందమైనా చేరలాని నిజమైన తూర్పు పాకిస్తాన్ నిజమైన నాయకులతో మాత్రమే తాను సమాలోచనలు జరుపగలనని కూడా భుట్టో పెర్కొని వెళ్లారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టోకు సన్నిహిత సహచరులలో ఒకరైన హాజీ పీర్జాదా, షేక్ ముజిబుర్‌ను ఎక్కడ నిర్బంధించి వుంచినది తను చెప్పడానికి వీలులేదన్నారు.

(పీర్జాదా కొత్తగా భుట్టో ఏర్పాటు

క్రిస్మస్ సెలవు లేదు

భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : డిసెంబరు 25 క్రిస్మస్ రోజు. అది పాకిస్తానీ జాతీయ పండుగ. అయినా ఈ ఏడాది ఆ రోజు పాకిస్తానుకు సెలవుదినం కాదని భుట్టో కొత్త ప్రభుత్వం నేడు ప్రకటించింది. అయితే క్రైస్తవులు అనాడు సెలవు తీసుకొనవచ్చునని కూడా పాకిస్తాన్ రేడియో నేడు చేసిన ప్రకటనలో ఉంది.

గతంలో ఈ రోజున పాక్ ప్రభుత్వ అధినేతలు, పాకిస్తాన్ ప్రభుత్వము, చిన్న సోదర పక్షమైన్న, అధికార పాక్ ప్రజానీకములు కూడా సమాసమ్మదాలి జిన్నాను మార్గదర్శకులుగా ఉదుకుని, వ్యవహరించి అని ప్రజలను కోరుతూ ప్రబోధ ప్రకటనలు చేసేవారు. ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటించేవారు. ఇప్పుడు ఆ రోజు సెలవు రోజు కాదని షేక్ ప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ స్వరన్‌సింగ్ : ఢిల్లీకి ప్రయాణం

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 22 : భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్, ఆయన వెంట సమితి సమావేశాలలో పాల్గొనడానికి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చిన ఉన్నతోద్యోగులు అధికార బృందం నేడు ఇక్కడనుంచి భారత దేశానికి బయలుదేరి వెడుతున్నారు. వీరిలో ఉపమంత్రి శ్రీ నూరుల్ హసన్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, శ్రీ జి. పార్థసారథి ప్రభృతులు ఈ బృందంలో ఉన్నారు.

రాజ్యాంగం 28 వ సవరణబిల్లు:

ప్రతిపక్షాలు అంగీకరిస్తేనే లోక్‌సభలో పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : రాజ్యాంగం 28వ సవరణ) బిల్లు గురించి ప్రతిపక్షాలకు, ప్రభుత్వానికీ మధ్య అంగీకారం కుదిరే పక్షంలోనే రేపు ఆ బిల్లును లోక్‌సభలో పరిశీలనకు తీసుకొనే అవకాశం ఉంటుంది.

పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులకు, ప్రధాన మంత్రికి మధ్య రేపు ఉదయం సమావేశం జరగాలని నిర్ణయించబడింది.

నేడు యీ బిల్లు సభలో ప్రవేశపెట్టబడిన వెంటనే పలువురు ప్రతిపక్ష నాయకులు ప్రధాన మంత్రిని కలుసుకొని దేశం అంతటా కూడా అత్యవసర పరిస్థితిని తొలగించాలని పట్టుబట్టారు.

దేశంలోని కొన్ని భాగాలలో మాత్రమే అత్యవసర పరిస్థితిని అమల్లో ఉండేట్లు చేయటంలో అర్థం లేదని వారు అన్నారు.

దేశభద్రత, రక్షణలకు, పౌరులకు సమానరించే నిమిత్తం ఇంక కొంత కాలం పాటు, ప్రభుత్వానికి అత్యవసర అధికారాలు అవసరమని శ్రీమతి గాంధి, సమావేశానికి హాజరైన ప్రధాని సీనియర్ సహచరులు వివరించారు.

ఈ బిల్లుకు ఎన్నికలతో ఎట్టి సంబంధం లేదని వారు అన్నారు.

యుద్ధ కైదీలను పరస్పరం ఉభయదేశాల మధ్య మార్చిడి చేసుకొనటం, యుద్ధ విరమణ అనంతరం జరగవలసిన సంప్రదింపులు ఇంకా జరుపవలసి ఉండడంచేత, ఇంకా కొంత కాలం పాటు అత్యవసర పరిస్థితి కొనసాగాలని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సమర్‌గుహ, అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఎన్నికలను వచ్చే సంవత్సరం డిసెంబరు దాకా వాయిదా వేయవచ్చునని ఆయన అన్నట్లు తెలుస్తోంది.

పార్టీలన్నీ అపూర్వమైన సమైక్యత ప్రదర్శించిన తరువాత తిరిగి యింత త్వరగా, పార్టీల మధ్య విభేదాలు కలుగ చేయుటానికి ప్రభుత్వం పూనుకొన్నందుకు పలువురు ప్రతిపక్ష నాయకులు, విచారం ప్రకటించారు.

—:o:—

సోఫియాలో విమాన ప్రమాదం

28 మంది మృతి

ఏథెన్సా, డిసెంబరు 22 : బల్గేరియా పౌర విమాన సర్వీసులకు చెందిన ఒక విమానం 73 మంది ప్రయాణికులతో సోఫియా విమానాశ్రయంలో ప్రేలిపోయింది. ప్రయాణికులలో 28 మంది, చైనీయక బృందం మరణించినట్లు, బల్గేరియా వార్తాసంస్థ బాటా నేడు ప్రకటించింది.

విద్యాలయాల సంక్రాంతి సెలవులు

జనవరి 6 నుంచి 16 వరకు: ప్రభుత్వం కొత్త ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22 : రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు, క్రైస్తవ సంస్థల నిర్వహణలో వున్నవి మినహా మిగిలిన వారికి సంక్రాంతి సెలవులు (లాంగ్ టర్మ్ హాలిడేస్) జనవరి 6 నుంచి 16 వరకు (అరెంజు రోజులుచేర్చి) ఇవ్వాలని విద్యాశాఖ డైరెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

గత నిర్ణయం ప్రకారం డిసెంబరు 23 నుంచి జనవరి 1 వరకు ఈ సెలవులు ఇవ్వాలి. ఇప్పుడు క్రైస్తవ సంస్థల నిర్వహణ కింద వున్న విద్యా సంస్థలకు మాత్రం ఈ సెలవులు డిసెంబరు 23 నుంచి జనవరి ఒకటివరకు ఇస్తారు.

ఇప్పుడు జారీ అయిన కొత్త ఉత్తర్వుల దృష్ట్యా, రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల సెలవులకు సంబంధించిన కొత్త ఉత్తర్వు ఇంటర్ మీడియట్ బోర్డువారు జారీచేయనున్నారు.

—:o:—

రాష్ట్ర వార్షిక ప్రణాళిక

ఢిల్లీలో చర్చలకు మంత్రుల ప్రయాణం

హైదరాబాద్, డిసెంబరు 22 : ఉప ముఖ్యమంత్రి, ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ నెల 23న విమానంలో ఢిల్లీ వెడుతున్నారు. 1972—73 రాష్ట్ర వార్షిక ప్రణాళికను గురించి 24వ తేదీన ఆయన ప్రణాళికా సంఘంతో చర్చలు జరిపి, 26వ తేదీ ఉదయానికి రాజధానికి తిరిగి వస్తారు.

ఆర్థిక మంత్రి శ్రీ అజగాని భగవంత రావుగారు కూడా, ప్రణాళికా సంఘంతో రాష్ట్ర వార్షిక ప్రణాళికపై చర్చలకు గాను గురువారం విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు. 24, 25 తేదీలలో కేంద్ర ఆహార— వ్యవసాయ శాఖ అధికారులతో సమాలోచనలు జరిపి 26వ తేదీ ఉదయానికి రాజధానికి తిరిగి వస్తారు.

EDUCATIONAL

రేడియో మెకానిక్, స్టీవెన్ మాస్టర్లు, టెలిగ్రాఫిస్టులు, టెలిఫోన్ ఆపరేటర్లు ఉద్యోగులకు ట్రెయినింగ్ యివ్వబడును. వివరములకు 25 పై. స్టాంపు పంపుము.

S.V.T.T. College (Recognised) Nehru Street, Tirupati.

పి. పి. డబ్ల్యు. డి., మద్రాసు.

కోడైక్కానల్ మన్నవనూరులో సెంట్రల్ టీచర్ అండ్ పూల్ రీసెర్చ్ వర్క్స్—స్టేషను భవనము నిర్మించుటకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజను నం. II పి.పి.డబ్ల్యు.డి. మద్రాసు—6 వారిచే తేది 29—12—1971 వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. (కల్వర్టు నిర్మాణములోనూ అప్రోచ్ రోడ్డు మరియు స్టోరేజ్ వాటర్ డ్రెయినులు నిర్మాణమునకు సంబంధించిన పనులు) ఎస్టిమేటు విలువ రు. 41,802. టెండరు ఫారము విలువ రు. 5/— మరియు సేల్సుటాక్స్ వంతున చెల్లించి తేది 27—12—71 వరకు పొందవచ్చును. ఇతర వివరములకు తేది 22—12—71 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 635(1317)/71

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ
(నీటి పారుదల శాఖ)

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

సీల్ టెండరు నోటీసు నం. 24/71-72

కాంట్రాక్టు పద్ధతి— కె. టు

క్రింద తెలిపిన టెండర్లు 1, II మరియు III తరగతులలో (జి. వో. నం 1077 పి. డబ్ల్యు. డి. తేది 10—7—67 ప్రకారం) రిజిష్టర్డు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థల నుండియు ఈ దిగువ కనువరచిన పనికి నెల్లూరు సర్కిల్, మూసరం టెండింగ్ ఇంజనీరు (నీటిపారుదల శాఖ) నెల్లూరు వారిచే తే 7—1—72 దిన సాయంకాలం 4 గంటలవరకు తీసుకోనబడును. అదే రోజున సాయంకాలము గం 4—30 వి. లకు తెరువబడును.

పని నెం.	పని పేరు	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	టెండరు ధరావతు రుసుము	పనిపూర్తి చేయవలసిన కాలము
1	2	3	4	5
1.	చిత్తూరు జిల్లా, పుత్తూరు తాలూకా, నరసింహపురము వద్ద ఒక వాగుకు అడ్డముగా క్రొత్త చెరువును నిర్మించుట (కొరవ పని మాత్రము) సివిల్ వర్క్సు:— చెరువు కట్టను నిర్మించుట, కలిజను కట్టుట మరియు తూమును కట్టుట.	రు. పై. 20—00	రు. 3700/—	ఒక సంవత్సరం

1. టెండరు పెడ్యూలుకుగాను దరఖాస్తులు తీసుకొను ఆఖరు తేది 4—1—72. అతేదికి పైబడి యివ్వబడునంటే దరఖాస్తులు సాధారణముగా అనుమతించబడవు. డాక్యుమెంట్లు ఖరీదు దరఖాస్తుతోనే చెల్లించవలెను.
2. టెండరు డాక్యుమెంట్లు — సూపరింటెండింగ్ యింజనీరువారి కార్యాలయములో తేది 2—1—72 నుండి కార్యాలయము నివేయు కాలములో పొందవచ్చును. (కార్యాలయము పనివేయుకాలము ఉదయం గం 10—30 వి. నుండి సాయంకాలం 5 గం. వరకు.)
3. పి.పి ఇంజనీరువారి దగ్గర రు. 50,000/— డిపాజిటు తీసికొనుచుంటే కాంట్రాక్టర్లు మాత్రం ఈ పనికిగాను కనువరచిన ధరావతులో 2/5 వ వంతు మాత్రం చెల్లించిన చాలును.
4. నెల్లూరు సర్కిల్—మూసరింటెండింగ్ యింజనీరుగారు పై పనికి వచ్చిన ఏ టెండరు గానీ లేక మొత్తం టెండర్లు గాని త్రోసివుచ్చుటకు పూర్తి హక్కులు కలిగియుండును.

యం. శివరామిరెడ్డి,
మూసరింటెండింగ్ ఇంజనీరు.
నెల్లూరు సర్కిల్ — నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
సీల్ టెండరు నోటీసు నెం. 20/D2/71

సీలువేసిన టెండర్లు లంపసు కాంట్రాక్టు పద్ధతిన రిజిష్టరు కాబడిన సివిల్ కాంట్రాక్టర్ల వద్దనుండి ఈ దిగువ కనువరచబడిన పనులకుగాను క్రింద కనువరచిన రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి రహదారులు మరియు భవనముల మూసరింటెండింగు ఇంజనీరు, కడప వారిచే కడపలో యున్న వారి ఆఫీసులో 28—1—72 తేది సాయంత్రము 3—00 గంటల వరకు తీసికొనబడును.

టెండర్లు అదేరోజు సాయంత్రము 3 గం. 30వి.లకు రహదారులు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు వారుగాని, వారిచే నియమితులైన వారిచేగాని తెరువబడును.

ధరావత్తులేక గాని, అలస్యముగాగాని వచ్చిన టెండర్లు త్రోసివేయబడును. ధరావత్తు డ్రాఫ్టురూపేణా స్టేటు బ్యాంకులోగాని, ఇండియా స్టేటుబ్యాంకులోగాని ఇందుకు సంబంధించిన రహదారులు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు జతపరచవలెను. క్రాసు చేయబడిన డ్రాఫ్టులు ఆమోదించబడును. ధరావత్తు నోట్లు చెక్కుల రూపములోగాని, డిపాజిట్టురూపములోగాని, తక్కువ మొత్తము డిపాజిట్టుగాని టెండర్లతో జతపరచిన త్రోసివేయబడును.

టెండర్లు వారిచేటు అంతెలోను, అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి అంకెలు మొత్తము కనువరచవలెను.

అడాయపు పన్ను సర్టిఫికేటు టెండరుకు జతపరచవలెను. టెండరు ఫారములలోకు ధరఖాస్తులు 12—1—72 తేది వరకు తీసికొనబడును. అట్టి దరఖాస్తులకు, టెండరు ఫారములు రహదారులు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారి ఆఫీసులో— 17—1—72 వ తేది నుండి 19—1—72 వ తేది వరకు పనివేయు కాలములో ధరఖాస్తుదారులు స్వయముగా వచ్చి పొందవచ్చును. పై కనువరచిన ఫారము ఖరీదు మొత్తము "యు" రెమిటెన్సు పి. డబ్ల్యు(ఆర్&బి) రెమిటెన్సు, 3 అదర్ రెమిటెన్సు హెడ్డుకు లోబడ్డు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమకట్టిన చలానా టెండరు ఫారముల ధరఖాస్తుతో తప్పక జతపరచవలెను. తపియడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏ విధంగా నైనను వాపసు ఇవ్వబడదు. ఏ కారణము చేతకాని ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లు గాని త్రోసివేయుటకు రహదారులు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు హక్కు కలిగియుండును. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టుద్వారా పంపబడవు. దరఖాస్తుదారులు స్వయముగా వచ్చి తీసికొని పోవలయును.

క్రమ నెం.	పేరు	ధరావత్తు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు కట్టి వంపినది	టెండరు ఫారము ఖరీదు + వ్యాట్టు	క్రమ నెం.	అడ్రసు రిజిస్టర్డ్ కాంట్రాక్టరు
1.	గుంటూరు, తుంగభద్రదరోడ్డు 57/8.10 కిలోమీటరు ఆదోనివద్ద రైల్వేపై వంతెనకు కాంక్రీటు రహదారి నిర్మించుట.	రు. 56,500	రూపాయలు	రు. 81/50	18	నెలలు అవుతి

(సం) యు. వెంకటేశ్వరరావు,
యెగ్జిక్యూటివ్ ఇంజినీర్,
అదనపు వార్డు సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు మరియు భవనములశాఖ,
కడప సర్కిలు, కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
తహశీలుదారులు మరియు భవనముల శాఖ
సీల్ టెండరు నోటీసు నెం. 20/D2/71

సీలువేసిన టెండర్లు లంపసు కాంట్రాక్టు పద్ధతిన రిజిష్టరు కాబడిన సివిల్ కాంట్రాక్టర్ల వద్దనుండి ఈ దిగువ కనువరచబడిన పనులకుగాను క్రింద కనువరచిన రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి రహదారులు మరియు భవనముల మూసరింటెండింగు ఇంజనీరు, కడప వారిచే కడపలో యున్న వారి ఆఫీసులో 28—1—72 తేది సాయంత్రము 3—00 గంటల వరకు తీసికొనబడును.

టెండర్లు అదేరోజు సాయంత్రము 3 గం. 30వి.లకు రహదారులు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు వారుగాని, వారిచే నియమితులైన వారిచేగాని తెరువబడును.

ధరావత్తులేక గాని, అలస్యముగాగాని వచ్చిన టెండర్లు త్రోసివేయబడును. ధరావత్తు డ్రాఫ్టురూపేణా స్టేటు బ్యాంకులోగాని, ఇండియా స్టేటుబ్యాంకులోగాని ఇందుకు సంబంధించిన రహదారులు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు జతపరచవలెను. క్రాసు చేయబడిన డ్రాఫ్టులు ఆమోదించబడును. ధరావత్తు నోట్లు చెక్కుల రూపములోగాని, డిపాజిట్టురూపములోగాని, తక్కువ మొత్తము డిపాజిట్టుగాని టెండర్లతో జతపరచిన త్రోసివేయబడును.

టెండర్లు వారిచేటు అంకెలోను, అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి అంకెలు మొత్తము కనువరచవలెను.

అడాయపు పన్ను సర్టిఫికేటు టెండరుకు జతపరచవలెను. టెండరు ఫారములలోకు ధరఖాస్తులు 12—1—72 తేది వరకు తీసికొనబడును. అట్టి దరఖాస్తులకు, టెండరు ఫారములు రహదారులు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారి ఆఫీసులో— 17—1—72 వ తేది నుండి 19—1—72 వ తేది వరకు పనివేయు కాలములో ధరఖాస్తుదారులు స్వయముగా వచ్చి పొందవచ్చును. పై కనువరచిన ఫారము ఖరీదు మొత్తము "యు" రెమిటెన్సు పి. డబ్ల్యు(ఆర్&బి) రెమిటెన్సు, 3 అదర్ రెమిటెన్సు హెడ్డుకు లోబడ్డు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమకట్టిన చలానా టెండరు ఫారముల ధరఖాస్తుతో తప్పక జతపరచవలెను. తపియడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏ విధంగా నైనను వాపసు ఇవ్వబడదు. ఏ కారణము చేతకాని ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లు గాని త్రోసివేయుటకు రహదారులు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు హక్కు కలిగియుండును. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టుద్వారా పంపబడవు. దరఖాస్తుదారులు స్వయముగా వచ్చి తీసికొని పోవలయును.

క్రమ నెం.	పని పేరు	టెండరు తేది	ధరావత్తు రుసుము	కట్టవలసిన కాలము	పని చేయుటకు విధించిన కాలము	టెండరు ఫారముధర అమ్మకపు పద్ధతిలోనూ	టెండరు ఫారములకు దరఖాస్తు ఆఖరు తేది	టెండరు ఫారములు అందు తేది
1)	శ్రీకాకుళం జిల్లా పెక్కలి తాలూకా "అక్కిదాసుపురము" గ్రామము దగ్గర పంచమ్మ గెడ్డపై ఆనకట్టు కట్టుటకు	29.1.72	రూ. 3000	అంకెలకు	18 నెలలు	రూ. 30.90	22.1.72	20.1.72
2)	శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి తాలూకా పారిధి ఆనకట్ట నుండి ఎడమకాల్వ త్రవ్వుటకు	29.1.72	8500	అంకెలకు	18 నెలలు	30.90	22.1.72	20.1.72
3)	శ్రీకాకుళంజిల్లా బొబ్బిలి తాలూకా పారిధి ఆనకట్టనుండి కుడికాల్వ త్రవ్వుటకు	29.1.72	4250	అంకెలకు	18 నెలలు	30.90	22.1.72	20.1.72

టెండర్లు సూపరింటెండింగు యింజనీరు పి. డబ్ల్యు. డి. శ్రీకాకుళం సర్కిలు శ్రీకాకుళం వారి కార్యాలయములో తే 29.1.72 న 4—0 గంటలకు అందునట్లుగా పంపవలయును. టెండర్లు అదేరోజు సాయంత్రము గం. 4—30 వి. లకు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్లు సమక్షములో తెరువబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములు సూపరింటెండింగు యింజనీరువారి కార్యాలయములో పనివేయు వేళలందు తేది 20—1—72 నుండి ప్రతి ఒక్కంటికి రూ. 30—90 (అక్షరములు ముప్పది రూపాయిలు తొంబది పైసలు మాత్రము) రుసుము చలానాద్వారా ఎగ్జిక్యూటివ్ యింజనీరు పి. డబ్ల్యు. డి. పార్వతీపురం డివిజను పార్వతీపురం చెల్లునట్లుగా పి. డబ్ల్యు. డి. III అదర్ రెమిటెన్సు హెడ్డుకు చెల్లించి చలానా దరఖాస్తులకు జతపరచి పొందవచ్చును. చలానాలేని దరఖాస్తులు చెల్లవేరు. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు. టెండరు షెడ్యూల్సు ఫారములు టెండరుదారు స్వయముగా ఈ ఆఫీసులో పొందవలెను. టెండరు పత్రములు చెల్లింపు మొత్తము రూ. 30—90 లు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడవు.

టెండరు పత్రములకు దరఖాస్తు తే. 22—1—72 లోపుగా అందునట్లుగా పంపవలయును. సాధారణముగా తే. 22.1.72వ దాటి చేరిన దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తు సొమ్ము పి. డబ్ల్యు. డి. రెమిట్టెన్సు డిపాజిట్టు హెడ్డుకు ఎగ్జిక్యూటివ్ యింజనీరు పి. డబ్ల్యు. డి. పార్వతీపురం డివిజను పార్వతీపురం చెల్లునట్లుగా ట్రెజరీ చలానా రూపములోకట్టి టెండరు షెడ్యూలుకు చలానా జతపరచి పంపవలయును.

సూపరింటెండింగు యింజనీరు పి. డబ్ల్యు. డి. శ్రీకాకుళం సర్కిలు శ్రీకాకుళంవారికి కొన్ని లేక అన్ని టెండర్లను కారణము తెలియ నివ్వకుండగలదు తిరస్కరించుటకు అధికారముగలదు.

(సం) డి. పంచేవరావు,
సూపరింటెండింగు యింజనీరు, పి.డబ్ల్యు.డి. శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం.

విద్యా విషయము

ఉద్యోగవకాశములున్న రేడియో మెకానిక్స్ గను, టెలిఫోన్, టెలిగ్రాఫ్ వైర్లెస్ ఆపరేటర్లుగను ట్రెయినింగు యివ్వబడును. వివరములకు 25 పైసల స్టాంపు పంపుము.

M. T. T. College. [Recognised] Bhimavaram [W. G. Dt.]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశువుల ఫారం మహాపంది ఆవరణలో 2 గొర్రెల షెడ్డులు కట్టుటకుగాను రూ. 12,000. ఒక్కొక్క గొర్రెల షెడ్డు రూ. 6,000 ఖరీదులో వేరు వేరుగా కట్టుటకు గాను 15—1—1972 తేది సాయంత్రము 3 గం. ల వరకు మహాపంది ప్రభుత్వ పశువుల ఫారం సూపరింటెండెంటుగారిచే సీలు వేయబడిన టెండర్లు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు వారిచే రిజిష్టరు చేయబడి సెంట్రాక్టర్లనుండి కోరబడినవి. షరతులు, కాంటినీస సామాన్లు, షెడ్యూలుతో పటు టెండరు ఫారముల పెట్టుమ రు. 5.20 స్వయముగా కాని, మనియార్డరుద్వారాగాని చెల్లించి కర్నూలు జిల్లా, నంద్యాల తాలూకా, మహానంది ఫారం సూపరింటెండెంటుగారి దగ్గరనుండి పొందవచ్చును.

ఫారములు ఒకరివి మరియొకరికి బదిలీ చేసికొనకూడదు.

(సం) జి. ఉమామహేశ్వరరావు,
సూపరింటెండెంటు, ప్రభుత్వ పశువుల ఫారం, మహానంది (పోస్టు), నంద్యాల (తాలూకా) కర్నూలు (జిల్లా).

పాక్ శతఘ్ని నౌక సిబ్బందికి పెనాంగ్‌లో ఆశ్రయం?

పెనాంగ్, మలేసియా, డిసెంబరు 22 : పాకిస్తానీ శతఘ్ని నౌక 'రాజషాహి' నేడు పెనాంగ్‌కు వచ్చింది. సీనియర్ అధికారులు వెంటనే మలేసియా నౌకాదళ అధికారులతో సంభాషణలు ప్రారంభించారు.

ముందుగా వర్తమానం లేకుండా ఈ నౌక పెనాంగ్ రేవులో ప్రత్యక్షమై, మలేసియా నౌకా దళం నౌక పక్కన లంగరు దింపింది. ఆ తర్వాత ఆ నౌక కొంతదూరం సముద్రంలోకి వెళ్లాక సంభాషణలు జరిగాయి.

రాజషాహిపై 47 మంది వున్నారని అభిజ్ఞవర్గాలవారు తెలిపారు. మామూలుగా ఈ నౌకలో 18 మంది సిబ్బంది వుంటారు.

ఈ నౌక చిటగాంగ్‌నుంచి వచ్చిందని నౌకకు చెందిన అధికారి ఒకరు మలేసియా జాతీయ వార్తా సంస్థ బెర్నమా విలేఖరికి తెలియ జేశారు.

మరమ్మత్తులు, ఇంధనంకోసం ఈ నౌక వచ్చినట్లు ఆయన తెలిపారని బెర్నమా తెలియ జేసింది.

ఈ నౌక బంగ్లాదేశ్‌నుంచి వచ్చిందా లేక పశ్చిమ పాకిస్తాన్‌నుంచి వచ్చిందా అని అడగ్గా సహాయం కావలసింది ఎవరికన్న విషయం ఆ విలేఖరికి అనవసరమని ఆ అధికారి అన్నారు

నౌకలోని అధికారులు, సిబ్బంది మలేసియాలో ఆశ్రయం కోరివచ్చారని భావించబడుతున్నది. అయితే ఇది ధ్రువీకృతం కాలేదు.

ఈ నౌక రాకపట్ల స్థానిక అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నౌక రాకపై వ్యాఖ్యానించడానికి ఇక్కడ నౌకా దళ అధికారి నిరాకరించారు. అయితే ఏదో పెద్ద సంఘటన జరగబోతున్నది. నేనిప్పుడేమీ చెప్పలేను. అని ఆయన అన్నారు.

కాకినాడ మునిసిపాలిటి
టెండరు నోటీసు

Ro. 64 Est. No. 107/70-71
Dt. 14—12—71

భాస్కర్‌నగర్ కాలనీలో రు. 24900 అంచనా విలువలో టవున్‌ప్లానింగ్ ఆఫీసరుకు క్వార్టర్లు నిర్మించు పనికి సీలువేసిన టెండర్లను కాకినాడ మునిసిపల్ కమిషనరు వారిచే లేక వారి ప్రతినిధిచే 5—1—1972 సా. 3 గంటలవరకు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు సా. 3—30గంటలకు తెరవబడును. సెడ్యూల్సు మరియు టెండరు స్పెసిఫికేషన్లను మునిసిపల్ ఇంజనీర్, కాకినాడ మునిసిపాలిటి వారిఆఫీసులో 3—1—72 సా. 4గంటలవరకు అన్ని పని రోజులలోను రు. 15—45 లు చెల్లించి పొందవచ్చును. ధరావతు క్రింద రు. 623లను కాకినాడ మునిసిపల్ ఖజానాలో నగదుగా లేక మనిఆర్డరు ద్వారా చెల్లించవలెను. చెక్కులు ఆమోదించరు. ధరావతు డబ్బు నేషనల్ డిఫెన్స్, నేషనల్ సేవింగ్స్ మరియు గవర్నమెంట్ ప్రామిసరి నోట్లు రూపములో అంగీకరించరు. డిమాండు డ్రాఫ్టులు అంగీకరించెదరు. టెండరుతోపాటు ధరావతుకు చెల్లాగును లేక పై తెలిపిన విధంగా చెల్లించిన రసీదులు జతపర్చని టెండర్లు పరిశీలించబడవు. ఏ కారణము వివరించకుండా ఏ టెండరునైనను లేక అన్నింటిని నిరాకరించే హక్కు కమిషనర్‌కు వున్నది.

(సం.) డి. శ్రీనివాసరావు,
కమిషనరు.

లాటరీలు

లాటరీ ఇంపర్ జపోలుతులు రు. 57,00,000 గెలువండి. రాజస్టాప్ 10 సీరీస్ — రు. 11.30 (పోస్టేజీతో) బాంగ్లాదేశ్ 5 సీరీస్—రు. 6.30 రెడ్‌క్రాస్ 6 సీరీస్ రూ 7.30, కేరళ 7 సీరీస్ 8.30, మైసూరు 5 సీరీస్ రు 6.30, తమిళనాడు 5 సీరీస్ రు. 6.30, ఇతర రాష్ట్రములన్నింటి టిక్కెట్లు లభించగలవు. 1 టిక్కెట్టు రు. 1 పోస్టేజీఅదనం. అన్ని స్టేట్లు 30 టిక్కెట్లు గల సెట్టు రు. 30 పోస్టేజి ఉచితం ఎం.ఒ./ఐ.పి.ఒ./డిడివంపండి.

Pramila Agency, No. 4, Kuppu Muthu Mudali St. Madras-5

దేశ రక్షణ నిధికి రాష్ట్ర ప్రజల విరాళాలు

కాకినాడ, డిశంబరు 22 : రామచంద్రపురం సహకార బ్యాంకు తరపున అధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణమూర్తి రు 5 వేలు చెక్కును జాతీయ రక్షణ నిధికి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్యకు సమర్పించారు. (స్వ.వి)

మాజీ శాసన సభ్యుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ రక్షణనిధికి వేయిరూపాయిలకు చెక్కునందించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సభినందిస్తూ లేఖ వ్రాశారు. (స్వ.వి.)

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు వారి కార్యాలయ సిబ్బంది రక్షణనిధికి రు 500లు ఇచ్చారు. రోజు ఒక గంట అదనంగా పని చేస్తామని చెప్పారు.

కాకినాడ ఆఫీసర్లక్లబ్ వారు రక్షణ నిధికి నూరురూపాయలు విరాళంగాయిచ్చారు.(స్వ.వి)

* * *

ఈ కిందివారు ఒక్కొక్కరు రక్షణ నిధికి నూరు రూపాయలు విరాళం యిచ్చారు: శ్రీ పూళ్ళ సుబ్బారావు (కడియపు లంక), శ్రీ గుత్తి వెంకయ్య(వెంకాయపేట), శ్రీ గుత్తి సీతారామారావు (కడియపులంక), వెంకాయపేట కూలీలుకూడా రక్షణనిధికి నూరు రూపాయలు విరాళంగా యిచ్చారు. (స్వ.వి.)

నర్సాపురంలో రక్షణనిధికి విరాళాలు

నరసాపురం, డిశంబరు 22 : నరసాపురం పురపాలక సంఘం కార్యాలయంవద్ద ముఖ్యమంత్రికి శ్రీ చెరుకూరి లక్ష్మణరావు అధ్యక్షతను పౌరసన్మానం జరిపి సభ్యులు సిబ్బంది రు 1116 లు, పురపాలక ఉపాధ్యాయులు రు 1116 లు, సర్కార్ కాంట్రాక్టరు రు 1116 లు, పురపాలక సభ్యుడు శ్రీ జక్కం సత్యనారాయణ 4మాసాల ఆలవెన్సును ముఖ్యమంత్రికి రక్షణ నిధిగ సమర్పించారు.

ముఖ్యమంత్రి బి. జి. బి. ఎస్. స్త్రీల కళాశాల సందర్శించిన సందర్భములో కళాశాల బృందం రు 1116 లు, శ్రీమతికె. విమలాదేవి రు 116 లు, శ్రీ ఎ. ఎస్.పెట్టి రు 116లు, శ్రీ కె. వెంకట శేషయ్య రు. 116 లు రక్షణనిధికి సమర్పించారు.

పాలకొల్లులో జరిగిన జిల్లా రాజకీయ మహాసభలో నరసాపురం తహసీలుదారు వారి సిబ్బంది రు 527 లు సబ్‌కలెక్టరువారి సిబ్బంది రు 250లు పాలకొల్లు కో—ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ రు 7 వేలు యండూరి వెంకటు నారాయణ రు 1 వెయ్యి, ఎ. ఎస్. ఎస్. కళాశాల విద్యార్థులు రు 600 లు, లయన్సు క్లబ్ రు 1208లు, జిల్లా గ్రామోద్యోగుల సంఘం రు 1116లు రక్షణ నిధిగ ముఖ్యమంత్రికి సమర్పించారు. (స్వ.వి.)

రాజోలు తాలూకా

రాజోలు, డిశంబరు 22 : దేశరక్షణ నిధికిగాను రాజోలు తాలూకాలో తాలూకా గ్రామముసనులు సంఘము రు. 116 విన్స్‌లాప్ హిలింగ్ చిల్డ్రన్స్‌హోమ్ రు. 116 —, టాండన్‌హౌస్ రాజోలు రు. 100 —, శ్రీ లక్ష్మీనృసింహామెమోరియల్ హైస్కూలు టీచర్లు విద్యార్థులు రు. 100 —, శ్రీ బళ్ళ శ్రీరాములు రు. 58, రామేశ్వరం గ్రామస్థులు రు. 80 — సమర్పించారు. రాజోలు ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందము ప్రధానమంత్రికి తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ ఒక రోజు జీతము రక్షణనిధికి సమర్పించుటకు తీర్మానించారు. రాజోలు పంచాయితి సమితి సిబ్బంది ఒకరోజు జీతమును రక్షణ నిధికి సమర్పించుటకు నిశ్చయించారు. (స్వ. వి.)

విజయవాడలోని ఫిలిం సంస్థల పనివారి విరాళం

విజయవాడ, డిశంబరు 22 : విజయవాడలోని లక్ష్మీఫిలింస్, లక్ష్మీకంబైన్స్, అన్నపూర్ణాఫిలింస్, పద్మనాభ ప్రింటింగ్ వర్క్స్, లక్ష్మీఆడ్వర్టైజర్స్, అన్నపూర్ణా అడ్వర్టైజర్స్, విజయటాకీస్, వినోద పిక్చర్ ప్యాలెస్‌లలో పని చేయు సిబ్బంది ఒక రోజు వేతనాన్ని దేశ రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

రేపల్లె సమితి అధ్యక్షుని ఆదర్శం

రేపల్లె, డిశంబరు 22 : రక్షణనిధికి రేపల్లె సమితి అధ్యక్షులు శ్రీ మైనేని రాజగోపాలరావు తమ నవంబరు నెల గౌరవ వేతనాన్ని ప్రయాణ బత్యాన్ని మొత్తం రు. 318 లు విరాళంగా ప్రధానమంత్రికి పంపారు. సమితి సిబ్బంది డిశంబరు నేల నమలో ఒక రోజు జీతాన్ని విరాళంగా రక్షణ నిధికి యివ్వడానికి నిర్ణయించారు. (స్వ.వి)

రణస్థలంసమితి వితరణ

రణస్థలం, డిశంబరు 22 : శ్రీకాకుళం జిల్లా రణస్థలం పంచాయితి సమితి అధ్యక్షుడు సభ్యులు రక్షణనిధికి రు 885 లు విరాళంగా యిచ్చారు. సమితి సిబ్బంది ఒక రోజు వేతనాన్ని విరాళంగా యివ్వనిర్ణయించారు.

తాడేపల్లిగూడెం పురపాలకసంఘ విరాళం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 22: తాడేపల్లిగూడెంపురపాలక సంఘంవారు సమావేశమై దేశ రక్షణనిధికి రు 4500లు యివ్వాలని తీర్మానించారు. సిబ్బంది అయిదువందల రూపాయిలు ఇచ్చారు. చైర్మన్ శ్రీ ఈలి ఆంజనేయులు, కౌన్సిలర్లు శ్రీ సి హెచ్. సత్యనారాయణ, సీతారామరాజులు తమ నెలవారి గౌరవ వేతనాన్ని విరాళంగా ఇస్తున్నారు.

వాణిజ్యమండలివారు అయిదువేల రూపాయలు రక్షణ నిధికి యివ్వడానికి తీర్మానించారు.

పురపాలక సంఘం సమావేశానికి శ్రీ ఈలి ఆంజనేయులు అధ్యక్షత వహించారు.

ప్రధానిని అభినందిస్తూ కూడా తీర్మానించారు. (స్వ. వి)

వర్తకమండలి వితరణ

తాడేపల్లిగూడెం, డిశంబరు 22 : తాడేపల్లిగూడెం వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మందిరంలో వాణిజ్యమండలి వారు సమావేశం జరిపి దేశరక్షణ నిధికి అయిదువేల రూపాయలు వసూలు చేసి యివ్వాలని తీర్మానించారు. భారత సైనికుల పరాక్రమ సంపదను ప్రశంసించారు. (స్వ.వి.)

కర్నూలు మునిసిపల్ ఉన్నత పాఠశాల వారి వితరణ

కర్నూలు, డిసెంబరు 22 : జాతీయ రక్షణనిధికి ఒకరోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని కర్నూలు మునిసిపల్ ఉన్నత పాఠశాల అధ్యాపక వర్గం వారు నిర్ణయించారు.

కళాశాల సంఘం

కర్నూలు ప్రభుత్వ ఆర్ట్సు సైన్సు కళాశాల సంఘంకు డా. బి. వేణుగోపాలరావు ప్రారంభోత్సవం జరిపారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రసాద్ అధ్యక్షత వహించారు.

రక్షణ నిధికి రు 1108లు వసూలు చేసినట్టు విద్యార్థి సంఘం కార్యదర్శి పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం శర్మ స్వాగతం చెప్పారు.

× × ×

స్థానిక వర్తకుడు శ్రీ బాట్టి రక్షణ నిధికి వేయిరూపాయలు పదిరూపాయలు విరాళంగా యిచ్చారు. (స్వ. వి)

బందరులో విరాళాలు

బందరు, డిసెంబరు 22 : లేడీ ఆంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు రక్షణ నిధికి రు1235లు విరాళంగా యిచ్చారు.

ఒకరోజు వేతనాన్ని రక్షణనిధికి విరాళంగా యివ్వాలని ఆంధ్ర జాతీయ కళాశాల అధ్యాపక బృందంవారు తీర్మానించారు. విద్యార్థులు కనీసం ఒక్కొక్క రూపాయి చొప్పున అయినా విరాళంగా యివ్వాలని విద్యార్థులు నిర్ణయించారు. (స్వ. వి)

విజయవాడ సైలర్స్ అసోసియేషన్ విరాళం

విజయవాడ, డిశంబరు 22 : విజయవాడ సైలర్స్ అసోసియేషన్ యిక్కడ సమావేశమై దేశరక్షణనిధికి రు 85లు భారత జవానులకు పంపారు. శ్రీ సేక్ మహబూబ్ అధ్యక్షత వహించారు.

తెలంగాణాపాలఉత్పత్తిదార్ల వితరణ

హైదరాబాదు, డిసెంబరు 22 : జాతీయ రక్షణ నిధికి తెలంగాణా పాల ఉత్పత్తిదారులు రు 56800 లు చెక్కును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు సమర్పించారు.

మొత్తం ప్రాంతంలో ఒకరోజు పాలఅమ్మకంపల్ల వచ్చినమొత్తం అది. అందులో పోసగిని పాల ఉత్పత్తిదారులు రు 25 వేలు చేరి ఉంది.

పాలకమీషనరు శ్రీ పి. సూర్యప్రకాశరావు చెక్కును ముఖ్యమంత్రికి యిచ్చారు. ప్లాంటు మేనేజరు శ్రీ పూర్ణచంద్రరావు, సేకరణ అధికారి డా. సంజీవరెడ్డి, పారసంబంధాల అధికారి శ్రీ మురళీధరరావు, శ్రీ వి. శేషయ్య, శ్రీ వెంకటనరసయ్య శాసనసభ్యుడు శ్రీ పున్నారెడ్డిల, ఈ సందర్భంలో హాజరయినారు.

పాలఉత్పత్తిదారులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలేరు సమితి విరాళం

నల్గొండ, డిసెంబరు 22 : రక్షణ నిధికి ఆలేరు సమితి సిబ్బంది ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వడానికి తీర్మానించారు.

అత్యవసర పరిస్థితి పూర్తి అయే వరకు నెలకు రెండు రోజుల జీతాన్ని విరాళంగా యివ్వడానికి సమితి గజిటెడ్ ఉద్యోగులు నిర్ణయించారు.

తన గౌరవ వేతనాన్ని యీవత్తు రక్షణ నిధికి విరాళంగా యిస్తానని సమితి అధ్యక్షుడు శ్రీ పై. రామిరెడ్డి ప్రకటించారు.

సమితికి చెందిన శ్రీ శాంతికుమార్, శ్రీ బలయ్యలు దేశరక్షణ కార్యకలాపాలలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను తె

రాజ్యాంగపు 28 వ సవరణ

అత్యవసర పరిస్థితిని పరిమితం చేసే బిల్లును ప్రతిపక్షాల ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, డిశంబరు 22 : అత్యవసర పరిస్థితిని దేశంలో కొన్ని ప్రాంతాలకు పరిమితం చేయడానికి రాష్ట్రపతికి అధికారమిచ్చే రాజ్యాంగ చట్టం 28వ సవరణ బిల్లును దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోక్‌సభలో ప్రతిపాదించారు. ప్రతిపక్ష సభ్యులు యావన్మంది తీవ్రంగా నిరుత్సాహిస్తుండగా సభలో ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది.

బిల్లును సభలో ప్రతిపాదించడానికి మంత్రి సభ అనుమతి కోరగా దానిపై వోటింగ్ జరిగింది. 248 వోట్లు అనుకూలంగాను 74 వ్యతిరేకంగా వచ్చాయి. పీస్కు, పీస్కు అని ప్రతిపక్ష సభ్యులు కేకలు వేస్తుండగా, సభలో బిల్లు ప్రతిపాదించబడింది.

ప్రతిపక్ష సభ్యులు అంతకుముందు చేసిన సవరణలకు దేశీయాంగశాఖ మంత్రి శ్రీ పంత్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ సమాధానమిస్తూ నిన్న ప్రతిపక్ష నాయకులతో జరిపిన చర్చలలో ఉదారంగాను, అభ్యుదయకరంగాను, ఉన్న ఈ బిల్లును ప్రతిపక్షం స్ఫూర్తంగా ఆమోదించిందనే అభిప్రాయం లేకుండా కలిగిందన్నారు.

బిల్లును సభలో ప్రవేశపెట్టనివ్వండని, బిల్లుపై చర్చకు ఉపక్రమించే లోగా ప్రతిపక్ష నాయకులతో సమావేశం జరుపవలసిందిగా తాను ప్రధాన మంత్రిని కోరగలనని రాజబహదూర్ ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

బిల్లు ప్రతిపాదన దశలో కూడా దానిని వ్యతిరేకించడానికి ప్రతిపక్షాలు నిశ్చయించుకున్నాయి.

బిల్లులోని ప్రధానాంశాలను వివరిస్తూ బిల్లు ఆశయాలకు సంబంధించిన ప్రకటనలో యిలా వుంది "మొత్తం భారతదేశం యొక్క, లేదా దేశంలో ఏదైనా ఒక ప్రాంతంయొక్క భద్రతకు యుద్ధంవలన, విదేశీదురాక్రమణ వలన లేదా అంతరంగిక కల్లోలం వల్ల, ముప్పు అత్యవసర పరిస్థితి ఏర్పడినదని, రాష్ట్రపతికి నమ్మకం కుదిరినప్పుడు, ప్రకటనద్వారా రాష్ట్రపతి అత్యవసరపరిస్థితి ఏర్పడినట్లు, ప్రకటించడానికి రాజ్యాంగంలోని 352వ అధికరణం రాష్ట్రపతికి అధికారమిస్తున్నది.

"అయితే ఈ అత్యవసర పరిస్థితిని దేశం అంతటా ప్రకటించకుండా దేశంలో ఏదైనా ఒక ప్రాంతానికి పరిమితం చేయకూడదా అనే విషయంలో సందేహాలు ఏర్పడ్డాయి. రాజ్యాంగంలో 353, 354, 358, 359 అధికరణాల ప్రకారం అత్యవసర పరిస్థితి ప్రకటించినవల్ల రాజ్యాంగ సంబంధమైన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని అత్యవసర పరిస్థితి దేశంలో ఏదో కొంత ప్రాంతానికి మాత్రమే వర్తించేట్లు రాష్ట్రపతి ప్రకటించడానికి వీలుగా 352వ అధికరణాన్ని మార్చడం అవసరమని భావించడం జరిగింది. 352 అధికరణాన్ని సవరించినప్పుడు వ్యవహారికంగా 353, 358, 359 అధికరణాలు కూడా సవరించవలసి ఉంటుంది.

ప్రతిపక్ష సభ్యులు, ఈ బిల్లును ప్రభుత్వం హడావిడిగా తెచ్చిందని తమను ముందుగా నోటీసు ఇవ్వడం గాని, ప్రతిపక్ష వాయకులలో సంప్రదించడంగాని జరుగలేదని విమర్శించారు.

శ్రీ సమర్ముఖర్జీ (మి.క.) బిల్లును ఉపసంహరించాలని కోరారు. ఈ బిల్లువల్ల కలిగే ఫలితాలు తీవ్రంగా ఉంటాయని అత్యవసర పరిస్థితికి సంబంధించిన అధికరణాల విషయంలో రాజ్యాంగానికి ఈ బిల్లు గండి పెడుతున్నదని ఆయన అన్నారు.

ప్రొ. హిరేన్‌ముఖర్జీ (మి.క.) ఈ బిల్లును తీసుకు రావడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో తనకు బోధపడటం లేదన్నారు. ఇటీవలి పరిస్థితుల ఫలితంగా దేశంలో సమరసమైన వాతావరణం ఏర్పడినప్పటికీ కూడా పార్లమెంటరీ సంస్థలు సాఫీగా పనిచేయకుండా ప్రతిబంధకం కల్పించడానికి ప్రభుత్వం వెనుదీయలేదు. రాజ్యాంగ సవరణ ప్రతిపాదనలు ప్రవేశపెట్టే ముందు ప్రతిపక్షాలను సంప్రదిస్తామనే మాజవాణి ఒప్పందానికి ప్రభుత్వం తిలోదకాలిచ్చింది అని హిరేన్‌ముఖర్జీ అన్నారు.

ఎర్రాసెజియన్ (డి. ఎం. కె.) కూడా ప్రభుత్వం ఈ బిల్లును హడావిడిగా ప్రతిపాదిస్తున్నదన్నారు. ఈ బిల్లు చట్టమైతే ఫెడరల్ వ్యవస్థను కూకటివ్రేళ్ళతో కూల్చినట్లవుతుందన్నారు. ఒక రాష్ట్రానికి, మరో రాష్ట్రానికి మధ్య వివక్షత పాటించడానికి ప్రభుత్వానికి అధికారం లభిస్తుందన్నారు. అత్యవసర పరిస్థితి కొనసాగడానికి తనకు అభ్యంతరం ఏమీ లేదు కాని ఇలా ముక్కలు, ముక్కలుగా అత్యవసర పరిస్థితిని అమలు చేయడం దేశఐకమత్యానికి సమగ్రతకు దెబ్బ అని ఆయన హెచ్చరించారు.

పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో కత్తి జళిపిస్తున్నాడు. వెయ్యి సంవత్సరాలైనా యుద్ధం చేస్తానంటున్నాడు. అందువల్ల వెయ్యి సంవత్సరాలపాటు సరిహద్దు ప్రాంతాలలో ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని అమలులో ఉంచుతుందా అని ఆయన ప్రశ్నించారు.

సమర్‌గుహా (సి.పి.) ఈ బిల్లువల్ల వేర్పాటు ధోరణులకు బీజం నాటినట్లవుతుందన్నారు. ప్రభుత్వం తన స్థితిని బలీయం చేసుకుంటూ అంతరంగిక కల్లోలం అన్న సాకుతో అత్యవసర పరిస్థితిని ప్రకటించి ప్రజాస్వామ్యం పీక నులిపి వేసే అవకాశం ఉన్నదని హెచ్చరించారు.

త్రిదిబ్‌కుమార్ చౌధరి (స్వ) : కొన్ని ప్రాంతాలలో ఎత్తివేస్తున్నామంటూ, దొడ్డి త్రోవన తెచ్చిన బిల్లు ఇదని విమర్శించారు.

జగన్నాథరావు (జ. సం.) అంతరంగిక కల్లోలాలను, ఇప్పుడున్న చట్టాలలోఅణచి వేయవచ్చునని సూచించారు.

ఆర్. డి. భండారి (శాం) : బిల్లును సమర్థించారు. దేశంలో ఏదో ఒక ప్రాంతంలో కల్లోలం ఏర్పడినప్పుడు మొత్తం దేశం అంతటా అత్యవసర పరిస్థితిని ఎందుకు ప్రకటించాలి, ప్రతిపాదనదశలోనే ప్రతిఘటించడంలో అవుచిత్యం, ఇంగితం ఏమీ లేదని ఆయన విమర్శించారు.

ప్రతిపక్ష సభ్యుల విమర్శలకు మంత్రి శ్రీ పంత్ సమాధానమిస్తూ దేశంలో ఇటీవల సంభవించిన దుర్ఘటనల్ప్రభుత్వం గమనించిందని, ఈ దుర్ఘటనం కొనసాగాలని వారిచిస్తున్నదని అన్నారు. ఈ బిల్లు ఉదారంగాను అభ్యుదయకరంగాను ఉన్నదని, ప్రభుత్వ ఉద్దేశ్యాలను శంకించవద్దని, చిత్తశుద్ధితోనే ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, ప్రతిపక్ష సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లులో నిరంకుశాధికార ధోరణి ప్రతిపక్ష సభ్యులకు కనిపించడం ఆశ్చర్యకరంగా ఉన్నదన్నారు. దేశం మొత్తం మీద అమలులో ఉన్న అత్యవసర పరిస్థితిని దేశ భద్రతా దృష్టితో పరిమితం చేయడం తమకే నిరంకుశధోరణి అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. యుద్ధ పరిస్థితులను అర్థం చేసుకోండి. పాకిస్తాన్ సైన్యాలు చాలా కొద్ది ప్రాంతాలలో తిష్టవేసుకుని ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో దొంగవాటుగా పాక్ చొరబాటులు ప్రవేశిస్తున్నాయి. ఇటీవలి ఉగ్రదాడి ఘటనాస్థలాలలో చాలా మందిని చచ్చే కొలది వారాలలో స్వస్థలాలకుపంపించి వేయవలసి ఉన్నది. ఇవన్నీ జరుగుతున్నాయి.

అత్యవసర పరిస్థితి అమలులోనే దాని కన్నా మెరుగైనవి కొనసాగకూడదని, దేశ భద్రతకు ముప్పుకలిగించకుండా బాగా చూడాలని, ఈ రెండు ఉద్దేశ్యాలతో ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. ఇది సమగ్రమైనదిగా ఉన్నబిల్లు. అవసరమైన ప్రాంతంలో మాత్రమే అత్యవసర పరిస్థితి ఉంటుంది. దేశం ఈ బిల్లును హర్షిస్తుందనుకుంటాను అని శ్రీ పంత్ వివరించారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ మాట్లాడుతూ పరిహద్దు ప్రాంతాలలో అత్యవసర పరిస్థితి కొనసాగి వలసి ఉంటుందన్నారు. అనుకూల చిత్తం సభలో ప్రతిపాదించబడింది.



యుద్ధవిరమణ అమలులోకి రావడంలో మానవజన్మలకు ఆయుధాలను శుభ్రంచేసుకోవడానికి లేదా ఇంటికి తిరిగి వెళ్ళడానికి తిరిగి చిక్కింది

జంట నగరాలలో సబర్బన్ రైళ్ళు

రద్దీవేళలలో ఎక్కువ పెట్టెలతో రాకపోకలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 22 : ప్రయాణికుల రద్దీ ఉండే వేళలలో జంటనగరాలలో ఎక్కువ పెట్టెలు గల సబర్బన్ రైళ్ళుండ్నడుపుతారని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ మేనేజరింగ్ మెంబర్ శ్రీ కె. ఎస్. చార్యులు చెప్పారు. భద్రాచలంలో సికింద్రాబాద్ డివిజనల్ రైలుమండ్ల ప్రయాణికుల ఉపయోగదారుల సంఘం సమావేశంలో ఆయన ప్రసంగించారు.

త్వరలో సికిందరాబాద్ స్టేషనులో థర్డ్ క్లాసు బుకింగ్ కొత్త రిజర్వేషను కార్యాలయం ప్రారంభిస్తారన్నారు.

రైళ్లరాకపోకలు సకాలానికి జరగడంలో పరిస్థితి మెరుగయిందన్నారు. సింగరేణి నుండి బొగ్గు రవాణా పెరిగింది.

కోలనూరు— పాతకుర్లా, పెద్దంపేట— రాఘవాపురంల మధ్య జంట రైలుమార్గంపై రైళ్ల రాకపోకలు ప్రారంభమైనాయి.

భాజీపేట డోర్నకల్ పెట్టెనులో గార్ల సుంద్రాతి మరుగుల మధ్య జంట రైలు మార్గముపై గూడ్సు బండ్ల రాకపోకలు 1972 జనవరిలో ప్రారంభం కాగలవనిఅన్నారు.

నాండెడ్‌లో లీక్‌ప్రూఫ్ వ్యాగన్ల సమ్మేళనం, సింగరేణి కాలరీ స్టేషను రోడ్డు మరమ్మత్తులు, ఖమ్మంలో మంచినీటిని చల్లపరచే యంత్రం, కర్నూలుటవును స్టేషనులో స్లీపర్ బెర్తుల కోటా పెంపుదల చేసే అంశం సికిందరాబాద్— నిజామాబాద్‌ల మధ్య అదనపు ప్యాసింజరు సర్వీసును ప్రారంభించే విషయం సమావేశంలో చర్చించారు.

బావినీరు శుభ్రంగా వుంచండి :

ప్రతి బావిచుట్టూను గోడ అవసరము. అది పిరమిడ్ సిమెంటులో నిర్మిస్తే మురికి నీరు బావిలో చొరకుండా అవారింది, బావినీటిని కలుషితము కాకుండా వుంచుతుంది. అందువలన నిరంతరమూ బావినీరు పరిశుభ్రముగా నుండును.

పిరమిడ్ సిమెంటు శీఘ్రగాలములో అధిక దృఢత్వమును పొందును. దీనియందు మెగ్నీసియా బాలా తక్కువగా నున్నది. అందువలన చక్షుమలను (వక్షరింగ్స్) తక్కువ వ్యవధిలో తొలగించి నిర్మాణబాలమును తగ్గించుకోవచ్చును. ఆధునాతనలో ISIవారు నిర్దేశించిన ప్రమాణములను అతిగమించియున్నది.

పిరమిడ్

అంతర్నిర్మితమయిన దృఢత్వమునకు.

పొదుపుకు పిరమిడ్ పెట్టినది పేరు



తయారుచేయువారు :
పెన్నా సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంట్‌నగర్ P.O.
కడ్డాలు జిల్లా, ఆంధ్రప్రదేశ్
బ్రాంచీలు : సికింద్రాబాద్ - బొంబాయి - హైదరాబాద్ - కాన్పూర్ - కొచ్చిన్ - నాసిక్ - హజారీ - రాజమండ్రి

దాళ్వా పంటలో అధిక దిగుబడి నిచ్చే వంగడాలు వేయాలి

రైతులకు వ్యవసాయశాఖ డైరెక్టరు విజ్ఞప్తి : ప్రభుత్వం తగు సహాయం చేస్తుందని వివరణ

విజయవాడ, డిశంబరు 22: నేటి అత్యవసర పరిస్థితుల దృష్ట్యాను, బంగ్లాదేశ్‌కు బియ్యం సప్లయికి కేంద్రప్రభుత్వము తీసుకున్న నిర్ణయం దృష్ట్యాను రాష్ట్రంనుంచి అధికంగా బియ్యం సేకరణ దృష్టిలో, వచ్చే దాళ్వా పంటలో అధిక దిగుబడినిచ్చే రకాల పంటలు పండించేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమము చేపట్టినట్లు వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ సబ్ కలెక్టరు ఆఫీసులో జరిగిన ఒక సమావేశంలో తెలియజేశారు.

ఇంతవరకు పాడుగు వంగడాలు పండిస్తున్న రైతులు అధిక దిగుబడినిచ్చే ఈ పొట్టి వంగడాలను దాళ్వా పంటలో వేయడానికి వీలుగా వారికి తగు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వము నిర్ణయించుకున్నదని కూడా ఆయన తెలియజేశారు. సబ్సిడీ రేట్లకు విత్తనాలు సప్లయి చేయడం ఈ సౌకర్యాలలో ఒకటని, ఎరువుల సప్లయి, క్రిమిసంహారక ఆవుషధాల సప్లయి తగినంతగా సక్రమంగా జరిగేట్లు హామీ ఇవ్వడం రెండవ చర్య అని ఆయన చెప్పారు. రైతులకు బి. ఎం. ఎస్. బుణాల ద్వారా పరపతి సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సౌకర్యాలు వినియోగించుకుని అధిక దిగుబడి నిచ్చే పంటలు పండించాలని ఆయన రైతులను కోరారు.

రాష్ట్రములో 22 లక్షల ఎకరాల్లో దాళ్వాపంట కింద ఈ అధిక దిగుబడినిచ్చే వంగడాలు వేసేందుకు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. బి.ఆర్. 8, బి.ఆర్. 20, జయ, రత్న వంటి అధిక దిగుబడినిచ్చే విత్తనాలు రైతులకు వ్యవసాయ శాఖ విరివిగా సప్లయి చేస్తుందని ఆయన అన్నారు. అమోనియం, సల్ఫేట్, యూరియా, కాల్సియం, అమోనియం నైట్రేట్, ఎరువులు విరివిగా సప్లయిలు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.

పొట్టి వంగడాలు ఎక్కువ అధిక దిగుబడి వచ్చినా, బియ్యం ముతకగా ఉండే కారణంగా, పేటి విక్రయములో రైతులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోగలున్నారని, కనుక మార్కెటింగ్ ఇబ్బందులకు రైతులు గురికాకుండా ఎందుకని పెద్ద ఎత్తున ధాన్యాన్ని సేకరించడానికి ప్రభుత్వము నిర్ణయించిందని, అందువల్ల రైతు ధాన్య విక్రయానికి మిల్లర్లపై ఆధారపడనవసరము లేదని ఆయన తెలిపారు.

రాజేంద్రనగర్‌కు చెందిన వ్యవసాయ శాస్త్ర నిపుణుడు డాక్టర్ ఎస్. వి. ఎస్. శాస్త్రి అధిక దిగుబడినిచ్చే రకాల పంటలు ఏ విధంగా పండించాలి, అన్న విషయాన్ని, వాటి విత్తనాలను వివరించారు.

కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ కృష్ణాజిల్లా రైతులు తాము వేసే దాళ్వాపంటలో మామూలు పంటల కంటే అధిక దిగుబడినిచ్చే రకాలను పండించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహాయం చేయగలదని అన్నారు.

ఈ సమావేశానికి ముందు వ్యవసాయశాఖ డైరెక్టరు కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అధికారులతో చర్చలు జరిపారు.

—:o:—

రాజధానిలో చౌకడిపోలు

హటాత్తుగా మంత్రి ప్రభృతుల సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 22: దేశరక్షణ సలహా సంఘం కార్యవర్గం నేటి మధ్యాహ్నం సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతన సమావేశమై రక్షణ నిధికి విరాళాలు సేకరించే పద్ధతులను గురించి కొన్ని నిర్ణయాలు చేసింది.

రక్షణ సలహా సంఘంలోని ధరల ఆదుపునకు సంబంధించిన ఉపసంఘం సభ్యులు పౌర సరఫరాల శాఖా మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఆధ్వర్యాన మారేడిపల్లి, చిలకలగూడ, శీతాఫల మండి, మొదలగు ప్రాంతాలలో కొన్ని చౌక ధర దుకాణాలను, ఇతర దుకాణాలను హటాత్తుగా దర్శించారు. ఒక దుకాణంలో (మారేడిపల్లి) బియ్యం సరిగ్గా యివ్వడం లేదని ఫిర్యాదు వచ్చినందువల్ల, అతని లైసెన్సును తాత్కాలికంగా రద్దు చేశారు. కిరసనాయిలు అమ్మేచోట్ల ఇద్దరు ముగ్గురు వర్తకులను జాగ్రత్తగా వుండవలసిందిగా హెచ్చరిక చేశారు. రేషన్‌కార్డులు జారీ కానిదే రేషన్‌కార్డు తెస్తే బియ్యం ఇస్తామని చెప్పిన వర్తకులను కూడా అధికారులు హెచ్చరించారు. ఈ పర్యటనలో శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు, శ్రీ నాగంకృష్ణ, శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం ప్రభృతులు పాల్గొన్నారు.

—:o:—

భారత సాంప్రదాయ పద్ధతి ఆసనాలు

మంత్రి శ్రీ మూర్తిరాజు గదిలో కొత్త ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22 : మంత్రి శ్రీ నింతుపాటి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధ మూర్తిరాజు సచివాలయంలోని తమ గదిలో ఆసనాలు, తమను చూడడానికి వచ్చే వారికి కూడా భారతీయమైన సాంప్రదాయం ప్రకారం, ఆసనాలు ఏర్పాటు చేసే పద్ధతి పెట్టారు. వారి గదిలో వున్న కుర్చీలు అన్నీ ఒక మూలకు చేర్చారు. తాము కూర్చుని వ్యవహరించడానికి ఒక పరుపు, ఆసీనులవడానికి ఒక దిండు, సరఫరా చేయాలని అధికారులను కోరారు. పాశ్చాత్య పద్ధతిలో దుస్తులు ధరించినవారు కూర్చునడానికి వీలుగా, వారి కోసం కుర్చీలు వుండే ఏర్పాటువారి గదిలో చేశారు. అలాంటి వారిని చూడడానికి తాము కూర్చుని గదిలోంచి వెళ్లి, స్వయంగా వారిని మంత్రి ఆదరించి సంభాషణలు జరుపుతారు.

— — —:o:— — —

వీరజవానులకు జంటనగరాలలో గృహాలు బహూకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 22 : దేశరక్షణలో ప్రాణాలు కోల్పోయిన అధికారులకు, జవానులకు ఇవ్వదానికిగాను ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలి నిర్మాణ రక్షణ నిధులతో జంటనగరాలలో ఒంటి గది ఇళ్లు, రెండు, రెండు గదుల ఇళ్లు, ఒకటి ఇస్తామని గృహనిర్మాణ మండలి అధ్యక్షులు శ్రీ నిజాంపాటి సూర్యనారాయణరావు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు నేడు తెలియజేశారు.

ముఖ్యమంత్రి బొంబాయి ప్రయాణం

హైదరాబాద్, డిశంబరు 22: ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు బొంబాయిలో పర్యటించారు. అక్కడ తెలుగు కార్మికులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రి శ్రీ వాకాటి గోపాలకృష్ణయ్య కూడా బొంబాయి వెళ్లారు.

మంత్రి శ్రీ జె. చొక్కారావు

హైదరాబాద్, డిశంబరు 22 : పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు డిశంబరు 26న బరంపురానికి బయలుదేరుతారు. ఆ రాత్రికి రాజధానికి తిరిగివస్తారు.

వైద్యనిపుణులరాక !

చర్మ వ్యాధులు, ఆస్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన వైద్య వైద్యులు

Dr. R. V. రాజు B.M.P. (ind) S.M.P.

క్రింది కేంద్రాలకు ప్రతినెలవస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, నవామేహం, ఆస్మా, దగ్గు, రొమ్ముకాపరం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత మర్మం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదింపునకు ఫీజు రు. 3/— సంప్రదించే వేళలు: ఉ. 8 నుండి సా. 4 వరకు.

23	డిశంబరు	విజయవాడ	హోటల్ కేప్, సిపాయిరంగం వాక్.
24	—	గుంటూరు	ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్డు.
25	—	చీరాల	జీవన్‌లాడ్జి.
26	—	ఒంగోలు	హోటల్ అఖిలాష్.
27	—	నెల్లూరు	శ్రీ కోమలరెడ్డి, జె. జి. స్ట్రీట్.
28	—	తిరుపతి	హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర.
29	—	చిత్తూరు	ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్డు.

KARTHIKEYA VAIDYASALA,
PALANI Tamil Nadu

B. Dattaram 121-A TEL

మీ స్వంత నీటి సరఫరా యూనిట్ ఉండడము ఉత్తమం !

మునిసిపాలిటీతో పనే లేదు.

దిన దినానికి నీళ్ళు దొరకడం కష్టమయిపోతుంది. మునిసిపాలిటీ వారిని నిందించాలాలము లేదు. మైయర్స్ లేక వాస్ డీప్‌వెల్ షాలోవెల్ సంపులు బోరింగ్. ట్యూబ్ లేక మామూలుగా తెరిచియున్న బావులలో అమర్చుకోండి. మా ఆటోమాటిక్ సిస్టమ్ ద్వారా, మంచి ప్రెషర్ క్రింద 24 గంటలు మీకు చల్లని, శుద్ధమైన నీళ్ళు లభిస్తాయి. ఇంటిపైన టాంకు అవసరము లేదు.

180 అడుగుల లోతునుండి 120 అడుగుల ఎత్తువరకు మీరు నీళ్ళు పైకి తోడగలరు. నీళ్ళు జీవనావసరములలో ఒకటి. ఆనందమయ జీవితానికి సమృద్ధిగ నీళ్ళు మీకు విశ్వ యంగ దొరకగలవని మేము హామీ ఇస్తాము ! మీ నీళ్ళ సమస్యలన్ని మాతో చెప్పండి.





వాస్ మైయర్స్

అన్ని అవసరాలకు తగిన సంపులు.

వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రై. లి.

2670/74, మోండా మార్కెట్ రోడ్, సికింద్రాబాద్—1.

మీకు ట్యూబ్‌వెల్ లేక బోర్‌వెల్ గాని లేనట్లయితే, మీకు ఒకటి త్రవ్వించుకొనుటకు మీకు మేము దారి చూపిస్తాము. మునిసిపాలిటీ నీటి సప్లైతో పని ఉండదు

ది కనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.

తేది 24-12-1971 న పది బ్రాంచీలు తెరవబడుచున్నవి

మైసూరు		
అజేకర్	...	దక్షిణ కనరా జిల్లా
అర్లసుర్లి	...	షిమోగా జిల్లా
త్యవరిగె	...	షిమోగా జిల్లా
మక్కంబుద్ది	...	చిక్‌మగలూరు జిల్లా
షివాని	...	చిక్‌మగలూర జిల్లా
యగటి	...	చిక్‌మగలూర జిల్లా
షన్‌తల్లి	...	కూర్గు జిల్లా
ఆంధ్ర		
బెలుగప్ప	...	అనంతపూరు జిల్లా
కేరళ		
కల్లూరు	...	తిరుచ్చూర్ జిల్లా
తిరువల్లూర్	...	కోజికోడ్ జిల్లా

(ESTD: 1906)

అన్ని రకాల బ్యాంకింగ్ వ్యాపారాలు జరుపబడును.

మైసూరు, కేరళ, తమిళనాడు, ఆంధ్ర, మహారాష్ట్ర మరియు బెంగాల్, రాష్ట్రములలో 100 పైబడి బ్రాంచీలు గలవు.

మా బ్యాంకునకు నచ్చి సంప్రదించండి. మేము ఎంత సహాయములమో మీరే తెలుసుకోగలరు.

—ఇచ్చట స్నేహభావమే సంప్రదాయం.

ప్రతి ఉచితము

ఓవల్‌టిన్

డబ్బాతోనూ ఒక షాలిమార్ గ్లూకోజ్ బిస్కట్ ప్యాకెట్ ఉచితం

ఇప్పుడు ప్రేమికులకు బోనస్‌గా మిన్నట్లు

మీ అభిమాన పానీయం ఓవల్‌టిన్‌కు పాలు దీపు ఆశ్చర్యపడ ఆరోగ్యానికి, బలానికి, శక్తికి అధిక శక్తివంతమైన పానీయం ! 70 ప్రోటీన్ అదనం చేసే రుచికరమైన 14 పాలిమార్ గ్లూకోజ్ బిస్కట్ల ప్యాకెట్టు ఓవల్‌టిన్‌తో పాటు ఉచితంగా మీకు లభించుతుంది.....

పైగా, ఓవల్‌టిన్ ఆరోగ్యం, ఓవల్‌టిన్ బలం, ఓవల్‌టిన్ శక్తి మీకు లభించుతుంది !

స్టాకు ఉండగానే త్వరపడండి

ఈ పొజిషన్‌లో 400 గ్రాము రు లభించును

ఏ. వాండర్ లిమిటెడ్, లండన్, వారి సాంకేతిక సహయోగంతో ఇండియాలో తయారుచేయువారు జగజీత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్

ASP/71/86 TEL

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. పుష్య శు. షష్ఠి 1971వ సం. డిసెంబర్ 23 గురువారం సూర్యు: శు.షష్ఠి: రా. 9.42, తతిథి: రా. 10.12, శ్రవణర్క్షం: ఉ. 7.27 వరకు తె. 4.20 మొదలు 5.52 వరకు.

1971వ సం. డిసెంబరు 24 శుక్రవారం సూర్యు: శు. సప్తమి: రా. 8.02, పూర్వాభాద్ర: రా. 9.11, పర్వ్యం: తె. 6.16 మొదలు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకుం డా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కైలాస్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. పుష్య శు. షష్ఠి గురువారం

దేశ ఆర్థిక పరిస్థితి

—:o:—

పద్నాలుగు రోజుల యుద్ధంతో భారత్ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన కొన్ని కొన్ని విషయాలు విశదంగా తెలిసి వచ్చాయి. యుద్ధం వల్ల ఏర్పడిన తీవ్రతలను మన ఆర్థిక వ్యవస్థ సుష్టుగా తట్టుకుంది. యుద్ధం వంటి విషమ స్థితిలో ఆర్థిక వ్యవస్థలో మామూలుగా సంభవించే విపరీత పరిణామాలు ఏమీ ఆ వ్యవస్థలో సంభవించలేదు. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఏమాత్రమూ పెరగలేదు. పట్టణాలలో ఒక్క కిరోసిన్ ఆయిల్‌కు కొంత ఇబ్బంది కలిగినా, అది దొరక్క పోవడం అన్న స్థితే ఏర్పడలేదు. ఈ విషయంలో కేంద్రము, రాష్ట్రాలు గూడా సుష్టుగా ప్రయత్నాలు చేశాయి. ఇప్పుడు ఆ కిరోసిన్ ఆయిల్‌కు సంబంధించిన రేషనింగును తీసివేయవలసిందని, తగినంత నిల్వ ఉన్నదని కేంద్రం రాష్ట్రాలకు సలహా ఇచ్చింది.

ఈ అన్నింటి బట్టి దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క పటిష్టత స్పష్టంగా వ్యక్తం అవుతుంది. ప్రజా స్వామ్య ధర్మ పద్ధతిని అభివృద్ధి సాధింపబడుతూ ఉన్నప్పుడు, మామూలు సమయాలలో కన్నా, ఇప్పుడు ఏర్పడినటువంటి విషమ పరిస్థితులలోనే ఆర్థిక వ్యవస్థ సాధించుకొని, నిగూఢంగా దాచుకొని ఉన్న శక్తి సామర్థ్యాలు బహిర్గతం అవుతూ ఉంటాయి. ఇది ఇట్లా తేలినందువల్ల యుద్ధంవల్ల ఆర్థిక పరిస్థితిపై కలిగిన వత్తిడులవల్ల ఆర్థిక పరిస్థితిని గురించి కొత్త పద్ధతిలో ఆలోచన చేయవలసి వచ్చింది. ప్రణాళికా సంఘం వారు ఆ పనిచేశారు. శ్రీ సుబ్రహ్మణ్యం లోక్‌సభలో చెప్పినట్లు ఇప్పుడు ధరల స్థిరతను, పొదుపు సమీకరణను, రాష్ట్రాలలో ఆర్థిక విషయాలలో క్రమశిక్షణను సాధించవలసి ఉంది. అసలు మనం ఇతరదేశాల నుంచి తీసుకొనే ఋణసహాయాన్ని మనఅవసరాలలో నాల్గవంతుకు మించిపోకుండా చూచుకొంటూ రావడం జరుగుతున్నది. ఇప్పుడు ఆ సహాయ పరిస్థితి కొంచెం క్లిష్టంగా ఉంటుందన్న ప్రాతిపదిక మీదనే అభివృద్ధి ఆలోచనలు జరగవలసిన అవసరం ఏర్పడింది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి గూడా చెప్పారు. అవసరమైనట్లు ఋణ సహాయం ముందుకు వస్తే, కాదనవలసిన పని ఎవరికీ లేదు. ఏకీకరణలకు నిదేశ సహాయ అవసరాన్ని గూర్చి ప్రధాన మంత్రి సేర్కొని ఉండటం గమనార్హం.

పైరే కూరుగాలు పరిస్థితులలో అయితే దేశంలో జాతీయ ఆదాయంలో కనీసం 15 శాతం మిత్రాన్నిపొదుపు చేసి కొని పెట్టుబడులుగా మార్చుకున్నప్పుడే జీవనాభివృద్ధి పెరుగుదలవల్ల ఆర్థిక వ్యవస్థకు సంభవం అయ్యే ప్రతిబంధకాన్ని తొలగించుకొనడం సాధ్యం అవుతుందని భారతదేశం స్థితిగతులను పరిశీలించిన కొందరు నిపుణులు భావిస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ పొదుపు అంతకన్నా మరింత ఊతంగా సాగవలసిన అవసరం ఉంది. అభివృద్ధి అన్నది సమగ్రమైన దృష్టితో కొనసాగవలసి ఉన్నదిగాని విభాగాలు విభాగాలుగా జరిగి భంగేలేదు. అన్నింటికంటే ముఖ్యం ధరల స్థాయిని సరసమైన స్థితిలోకి తీసుకురావడం. అప్పుడే దేశం ఆర్థిక రంగంలో ఎదుర్కొంటున్న అనేక రకాల చిక్కులు తీరడానికి, ప్రజలలో సర్వే సర్వత్రా పొదుపు అలవాటు బాగా పెరగడానికి వీలు కలుగుతుంది. ఇప్పుడు దేశంలో అధిక సంఖ్యాకులైన ప్రజలు ఏ విధమైన పొదుపుగాని చేయలేక పోతున్నారంటే, అందుకు ధరల పరిస్థితి చాలావరకు కారణం అన్నది వేరే చెప్పవలసిన పనిలేదు కాబట్టి ముందు ప్రభుత్వం ఈ ధరల విషయాన్ని గురించి పట్టించుకొని, ఆ ధరలను అదుపులోనికి తీసుకురాగల చర్యలు ఏవో, వానిని గురించి ఇప్పటికన్నా ఎక్కువ దీక్షతో, శ్రద్ధతో యోచించవలసి ఉంది.

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు తరలింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 22: బంగ్లాదేశ్ ప్రభుత్వం నేడు ముజిబ్‌నగర్‌నుంచి ఢాకాకు తరలించబడ్డది.

ఇక మీదట బంగ్లాదేశ్ ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వం ఢాకా రాజధానిగా పని చేస్తుంది. తాత్కాలిక అధ్యక్షుడు సయ్యద్ నజ్రుల్ ఇస్లాం ప్రధాన మంత్రి శ్రీ తాజుద్దీన్ అహ్మద్ ప్రభృతులు నేడే ఢాకాకు ప్రయాణమై వెళ్తున్నారు అని బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది. బంగ్లాదేశ్‌లో అప్పుడే 350 పోలీసు స్టేషన్లు పని చేస్తున్నాయి.

ఇది యిలా ఉండగా ఢాకా తూర్పు ప్రశాంత స్థితికి చేరుకుంటున్నది. గడచిన 24 గంటల కాలంలోను ఢాకా నగరంలో ఎక్కడ అనాంచ నీయ సంఘటనలు జరుగలేదు.

ప్రభుత్వ కార్యాలయాలు పని చేస్తున్నాయి. బంగ్లాదేశ్ దక్షిణ ప్రాంతంలో అతి ముఖ్యమయిన నగరాలలో ఒకటైన ఖుల్నా నగరం పాక్ కిరాతకుల చేతుల్లో సర్వనాశనమైంది. కాని తిరిగి యిప్పుడు మెల్లగా పుంజుకుంటున్నది.

ఒక పి. టి. ఐ. విలేకరి యీ ప్రాంతాన్ని సందర్శించారు. జెస్సోర్, ఖుల్నాల మధ్య క్రిక్కిరిసిన ప్రయాణికులతో బస్సులు నడుస్తున్నాయి. లౌడ్‌స్పీకర్‌లు పెట్టి హిందీ సినిమా పాటలు అనేక చోట్ల వేస్తున్నారు.

చిన్న చిన్న పిల్లలు జై బంగ్లా అంటూ సంబరంగా ఊరేగుతున్నారు. నగరంలో కొన్ని టెలిఫోన్‌లు పని చేయటం ప్రారంభించాయి.

పాకిస్తాన్ కిరాతకులు టెలిఫోన్ ఎక్స్‌చేంజీని పైక్రోవేవ్ యంత్రాంగాన్ని ధ్వంసం చేశారని ముక్తివాహినిలో పని చేసిన ఒక 26 సంవత్సరాల పౌరఉద్యోగి ఒకరు చెప్పారు.

ఖుల్నా రేడియో కేంద్రంపై రవీంద్ర నాథ్‌టాకూర్ పాటలు వేస్తున్నదన్న ఆగ్రహంతో దానిని పాక్ సైన్యాలు ధ్వంసంచేశాయి. అయితే బరత్ నుంచి వచ్చిన ట్రాన్స్‌మీటర్‌తో యీ రేడియో తిరిగి త్వరలోనే పని చేయనున్నది.

సిల్హెట్‌లో కూడా శరణార్థులు తిరిగివచ్చి చేరుతున్నారు. పరిస్థితులు ప్రశాంత స్థితికి చేరుకుంటున్నాయి.

5 వేల మంది ఢాకా తిరిగి యీ నగరానికి చేరుకున్నట్లు పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు. ఈ ప్రాంతం నుంచి జాతీయ అసెంబ్లీకి ఎన్నుకోబడిన శ్రీ ఫిరోజ్ ఘాజీకి యీ ప్రాంతపు పునరుద్ధరణ కార్యక్రమాలను అప్పగించారు.

లొంగిపోయిన పాక్ సైన్యాల ప్రాణభయంచేత ఎంతభయపడి పోయారు అంటే వారి విజ్ఞప్తిపై యుద్ధం అయిన తరువాత 3 గంటల సేపు కర్ఫ్యూ విధించవలసి వచ్చింది.

ఈ ప్రాంతంలో పాకిస్తానీ సేన 200 మంది మేధావులను చిత్రహింసచేసి చంపింది అని శ్రీ ఘాజీ చెప్పారు.

బంగాళా ఖాతంలో అమెరికా నౌకాదళం

శ్రీలంక మాల్‌దీవుల మధ్య తిరుగాడుతున్నటు వాషింగ్‌టన్ ప్రకటన

వాషింగ్టన్, డిశంబరు 22: అవసర పరిస్థితులలో తూర్పుపాక్, పశ్చిమపాక్ రంగాలలో ఏ ప్రాంతంనుంచైనా మనుషులను తీసుకుని పోయే నిమిత్తం అమెరికా తన నౌకాదళానికి చెందిన ఎంటర్ ప్రయిజ్‌నౌక సహా మొత్తం 10 నౌకలను బంగాళాఖాతంలోనికి పంపించింది అని అమెరికా రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ప్రస్తుం యీ నౌకలు భారతదేశానికి దక్షిణంగా శ్రీలంకకి మాల్‌దీవులకు మధ్య తిరుగాడు తున్నాయి అని కూడా ఆయన చెప్పారు. అయితే వీటిని యింతవరకు ఎప్పుడు తరలించటానికి ఉపయోగించ లేదు అని ఆయన అన్నారు.

ఈ దక్షిణాది సముద్రంలో గతవారాంతం నుంచి యీ నౌకలు తిరుగాడు తున్నాయి అని శ్రీ జెర్రాయి బ్లూగ్రీఫిత్స్ చెప్పారు.

ఈ పది నౌకలలో ముఖ్యంగా ఎంటర్ ప్రయిజ్, ట్రిపోలీలున్నాయి. ట్రిపోలీ పైహెలికాప్టర్‌లుంటాయి. అయితే వీటిని తూర్పు బెంగాల్ నుంచి మనుషులనుతరలించటానికి వినియోగించ లేదు అని కూడా ఆయన చెప్పారు.

ఈనౌకా బలగం మలక్కా జలసంధి నుంచి ఉత్తరంగా ప్రయాణంచేసి సింగపూర్‌కు ఎడంగా హిందూ మహాసముద్రంలో గత బుధవారం ప్రవేశం చేశాయి. అటు తరువాత అవి అండమాన్, నికోబార్ దీవుల మధ్యనుంచి నైరుతి దిక్కుగా ప్రయాణం చేసి శ్రీలంక దిగువ సముద్రంలోకి ప్రవేశం చేశాయి. అయితే యివి అండమాన్ నికోబార్‌ల మధ్య దారి దాటి ఉత్తరంగా పోలేదు. అవి చిట్టగాంగ్‌కు 1100 మైళ్ళ కన్నా ఎక్కువ దూరంలోనే ఉంటూ వచ్చాయి.

ప్రస్తుతం వాటికి కార్యక్రమం ఏమీ లేదు"అని కూడా ఆయన అన్నారు.

యుద్ధరంగం అనేది రెండు రంగాలలో జరిగింది. కనుక యిటువైపునుంచైనా మా వారిని మేము తరలించవలసిన అవసరం రాగలదు కనుక ఆందుబాటులో మా నౌకలుంచాము.

ఈ నౌకాదళంలోని ట్రిపోలీ మీద నుంచి రాత్రి గస్తీకి బయలుదేరిన ఒక హెలికాప్టర్ సముద్రంలో కూలిపోవడంవల్ల గత ఆదివారం నలుగురుసిబ్బంది మరణించారు.

ప్రణాళిక లక్ష్యాలు పంచసూత్రకార్యక్రమం

1 వ పేజీ తరువాయి

రేటు తగ్గడానికి ఇవన్నీ కూడా తోడ్పడ్డాయి. వ్యవసాయరంగంలో సైతం బుంబుపనాడ ఒడిదుడుకులనుంచి ఒక మెట్టారు రక్షణ పొందడానికి దేశం ఇంకా చాలా దూరం వెళ్లవలసి ఉన్నదని, వ్యవసాయోత్పత్తి దెబ్బతినే అవకాశాన్ని దృష్టిలో పెట్టి ఏలోలేదని ప్రణాళిక పత్రం తెల్పింది.

ధరల పెరుగుదల మూలంగానూ, తత్ఫలితంగా ఉత్పత్తి, భర్చులు పెరగడంవల్లను ప్రణాళికలో కొన్ని పథకాల భౌతిక లక్ష్యాలు పూర్తిగా నెరవేరక పోవచ్చునని పత్రం సూచించింది.

సాంఘికన్యాయం, ధరల సుస్థిరతలలో పాటు నిలకడగా అభివృద్ధిని సాధించవలసిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలో చేయవలసిన మరికొన్ని సర్దుబాట్లను గూర్చి ప్రణాళిక సంఘం, ప్రభుత్వం పరిశీలన జరుపగలవని మంత్రి చెప్పారు.

ఆర్థిక రంగంలో ఆనిశ్చయ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ధరలను స్థిరంగా ఉంచడం, పొదుపును సమీకరించడం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా క్రమశిక్షణను పాటించి, వోవర్ డ్రాఫ్ట్‌లను పూర్తిగా నివారించడం అత్యంతావశ్యకమని మంత్రి నొక్కి చెప్పారు.

ప్రణాళికా లక్ష్యాల సాధనలో పడ్డ తగ్గుదలను సరిచేసే విషయమై శ్రద్ధ చూపాలని అంటూ, ప్రణాళిక మధ్యంతర మదింపు పత్రంలోని అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగం సంస్థలు మరింత జాగ్రత్తగా పరిశీలించాలని ఆయన అన్నారు. విధానాలలో మార్పులకైనా, పరిపాలనా వ్యవస్థను మేరుగుపరచడానికైనా, ఆర్థిక చర్యలకైనా, లేదా కొత్త పథకాలు, కార్యక్రమాలు ప్రవేశ పెట్టడానికైనా ఈ పత్రం ప్రాతిపదిక కావాలని ఆయన అన్నారు.

రక్షణక్షేత్ర మూలంగాను, బంగ్లాదేశ్‌కు సహాయం చేయవలసి రావడంవల్లను అవసరాలు పెరిగి, దేశ ఆర్థిక, భౌతికవనరులపైన, మనుష్యసంపదపైన, విదేశీద్రవ్య నిధులపైన అదనపు భారం పడిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. అందువల్ల ఒకవంక పొదుపును ప్రోత్సహించి, సమీకరించడం, వనరులను వీలైనంత ఎక్కువ పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకొనడం అత్యంతావశ్యకమని తెల్పారు.

ఉత్పత్తి, ఆదాయాలు పెరిగి, అత్యవసరం కాని వస్తువుల నిర్మాణం అదుపు చేయడం పైనే పొదుపు పెరుగుదల ఆధారపడి వుంటుందని పేర్కొంటూ, ఇళ్లలోనూ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగం సంస్థలలోనూ కూడా ఇతోధికమైన స్థాయిలో నిలకడగా పొదుపు సాధించాలని మంత్రి అన్నారు.

ప్రధానమైన పెట్టుబడులు పెట్టేందుకు, విద్య, ఆరోగ్యం, మంచినీటి సరఫరా, పుష్టికర ఆహారంవంటి అత్యవసర సాంఘిక కార్యక్రమాలపైన పెట్టుబడులు నిలకడగా పెట్టేందుకు పొదుపు మొత్తంలో అధిక భాగాన్ని ప్రభుత్వ రంగానికి ప్రత్యేకించడం కూడా ముఖ్యం.

త్యాగ భారాన్ని న్యాయంగా పంపిణీ చేసి, సమాజంలో బలహీనవర్గాలకు రక్షణ కల్పించేట్లయితే పరిమిత సహకారణకు అవసరమైన కృషిని నిలకడగా కొనసాగించే పిలుపు ఉండగలదని శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు.

అభివృద్ధికి, సాంఘిక న్యాయం సాధనకు ధరలు సుస్థిరంగా ఉండటం అవసరం. ధరలను సుస్థిరంగా ఉంచేందుకు, ద్రవ్యోల్బణపు వత్తిడులను నివారించేందుకు, ఆదాయాలను, పెట్టుబడులను పరిరక్షించేందుకు సత్వర చర్యలు తీసుకొనవలసిన ఆవశ్యకత కలదని ప్రభుత్వానికి తెలుసు.

వాక్ రాష్ట్రాల కొత్త గవర్నర్లుగా భుట్టోవాద సభ్యుల నియామకం

సింధ్ గవర్నర్‌గా అధ్యక్షుని సన్నిహిత బంధువు

న్యూఢిల్లీ, డిశంబరు 22: పంజాబ్, సింధ్, వాయువ్య పరిహద్దు రాష్ట్రాలకు ఇంతవరకు ఉన్న సైనిక గవర్నర్లను పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్. ఎ. భుట్టో రిటైర్ చేసి, వారి స్థానే కొత్త గవర్నర్లను నియమించారు.

కొత్త గవర్నర్లుగా నియుక్తులైన శ్రీయుతులు ముబాష్‌ముర్తాజా (పంజాబ్), ముంతాజ అలీభుట్టో (సింధ్), సాయ్యాత్ మహమ్మద్ ఖాన్‌పెర్వాస్ (వాయువ్యసరిహద్దు రాష్ట్రం) ఆయా రాష్ట్రాలకు సైనిక పాలనాధికారులుగా కూడా వ్యవహరిస్తారు.

ఇప్పుడు రిటైరు చేయబడిన సైనిక గవర్నర్లు: లెఫ్టినెంట్ జనరల్ అతికుర్ రహ్మాన్, లెఫ్టినెంట్ జనరల్ రహీమ్ గుల్, లెఫ్టినెంట్ జనరల్ టి. ఎం. అజ్జర్ ఖాన్.

బలూచిస్తాన్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ రియాజుల్లాఖాన్‌ను కూడా రిటైర్ చేయడం జరిగింది. ఆ రాష్ట్రంలోని తమ పార్టి సభ్యులను సంప్రదించిన అనంతరం శ్రీ భుట్టో అక్కడ కొత్త గవర్నర్‌ను నియమిస్తారని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

కొత్త గవర్నర్లు శ్రీ భుట్టో నాయకత్వంలోని పీపుల్స్ పార్టీకి చెందిన వారని అని వివరించింది.

సింధ్ రాష్ట్రానికి గవర్నర్‌గా నియుక్తుడైన శ్రీ ముంతాజ అలీ భుట్టో, అధ్యక్షుడు శ్రీజుల్ ఫికర్ అలీభుట్టోకు సన్నిహిత బంధువు.

గత సోమవారం నాడు శ్రీ భుట్టో అధ్యక్షత వహించి స్వీకరించిన అనంతరం రేడియోలో ప్రసంగిస్తూ వెనుకటి అధ్యక్షులు తమ సలహాదారులు తమ పిల్లలు, బంధువులు వినియోగించుకుని సైనికవ్యవస్థకు అనుమతించారని, తాము తమ బంధువులను, ఆఖరికి తమ భార్యా బిడ్డలను కూడా అలాంటి పనిచేయ నిస్తమని ధర్మసన్నాలు చెప్పారు.

అయితే ఆయన తమ సన్నిహిత బంధువును మాత్రం శ్రీ ఆలీతో మొదటి నుంచి మినహాయించారు. ఆ రోజున ఆయన ఆ బంధువు పేరు తెల్పకపోయినా ఇప్పుడాయన సింధ్ రాష్ట్రానికి గవర్నర్‌గా నియుక్తుడైన శ్రీ ముంతాజ్ భుట్టోయే ఆ బంధువని స్పష్టమవుతోంది.

నా బంధువు ఒకరు ఉన్నారు. అయితే వ్యక్తిగా గొప్పవాడు. ప్రజలకు నేర్పాడు. రాజకీయ ప్రజలకు సేవచేసే హక్కు అయనకు ఉన్నది. అయన మేధావి. నిదేశాలకు వెళ్లివచ్చిన వాడు. ఇదివరకే విషయం అని శ్రీ భుట్టో సోమవారం నాడు తమ రేడియో ప్రసంగంలో అన్నారు.

శ్రీ భుట్టో ఇంకా ఇలా అన్నారు: నాకు భార్య, బిడ్డలు ఉన్నారు. వారి ప్రసక్తియం ఉండదు. నా కనిష్ఠ తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోనవచ్చునని నా బిడ్డలుగాని, కుటుంబం గాని, నా భార్యగాని భావిస్తే నాకు పొరపాటుగదిస్తారాజీ అవుతారు. ఇరవయ్యేండ్లుగానే నాకు అలాంటి ఆలోచనలు లేవు అని నేను ఆశిస్తాను అని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో భుట్టో అధికారంపై సోవియట్ రష్యా మౌనం

మాస్కో, డిసెంబరు 22: శ్రీ జుల్ఫికర్ అలీభుట్టో పాకిస్తాన్ అధ్యక్షుడుగానూ, సైనిక శాసనం నిర్వహణాధికారిగానూ అధికారంలో చేపట్టిన తరువాత పరిస్థితులను మాస్కోలో ఆసక్తికరంగా గమనించడం జరుగుతోంది.

ప్రావదా, ఇతర పత్రికలు ఈ సంఘటనా వివరాలను తెలుపుతూ క్లుప్తంగా వార్త ప్రచురించినవి కాని ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు.

పాకిస్తాన్‌కు సంతోషకరం కాని సుఖప్రదం గానికాని పరిస్థితులలోఈ మార్పుసంభవించినందున మాస్కో దీనిపై వ్యాఖ్యానం చేసేముందు జాగ్రత్తగా పరిశీలన జరుపుతున్నది.

గతంలో శ్రీ భుట్టో వ్యక్తిత్వం మాస్కోకు అంతగా ప్రియతమం కాకపోయినప్పటికీ, ఇప్పుడు తనపై పడిన బాధ్యతదృష్ట్యా పాకిస్తాన్ విధానాలను అయన క్రమేణా వాస్తవికతవైపు మార్చి, ఆర్థిక, సాంఘిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయ గలరన్న భావం ఇక్కడ కలుగుతున్నది.

ఇది చాలా మందంగా జరిగే కార్యక్రమం అయినా, పాకిస్తాన్‌ను పౌర ప్రజాస్వామ్య పథంలో పెట్టాలని శ్రీ భుట్టో వాంఛించే పక్షంలో ఇది అనివార్యమని ఇక్కడ సోషలిస్టు దవుత్య ప్రతినిధులు భావిస్తున్నారు.

కాగా షేక్ ముజిబర్ రహ్మాన్‌ను విడుదల చేసి, ఆయనతో సంప్రదింపులు జరిపి, భారత—పాకిస్తాన్‌ల మధ్య అవరిష్కృతంగా ఉన్న వివాదాల విషయంలో భారత్‌లో అవగాహనకు యత్నిస్తే ఇక్కడ శ్రీ భుట్టో ప్రశంసలను చూరగొనగలరు.

తనస్థితికి తానే కారకులైన జనరల్ యాహ్యాఖాన్ పరిస్థితి పట్ల ఇక్కడ ఎవరూ అంతగా విచారించడంలేదు. జనరల్ యాహ్యాఖాన్ ఇటీవలి పంథుటన పందర్భంలో పట్టు విడుపు ధోరణితో వ్యవహరించవలసిందిగా సోవియెట్ యూనియన్ చేసిన విజ్ఞప్తిని ఖాతరు చేయక పోవడం పట్ల ఇక్కడ అసంతృప్తి వ్యక్తం కావడంతో పాటు, ఆయన కనీసం రెండునిర్ణు సోవియెట్ న యక్తాన్ని తృణీకరించి పట్టించి, ఆయన మాటలను రష్యన్లకు అవమానికం కలిగించేందుకు బాధ్యులయ్యారు. ఒకనిరి ప్రాంతీయ ఆర్థిక సహకారం ప్రతిపాదనపై సోవియెట్ యూనియన్‌కు ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకోలేదు. మరో సందర్భంలో చైనాతో సరిహద్దులో కార్యకలాపాలపై ఆయన తప్పుడు వార్తలు అందజేశారు.

ప్రపంచ సమస్యలపై సన్నిహిత చర్చలు:బ్రిటన్,అమెరికాల నిర్ణయం

నిక్సన్, హీత్‌ల సంయుక్త ప్రకటన

హామిల్టన్, (బెర్ముడా), డిశంబరు 22: ప్రపంచ సమస్యలపై బ్రిటన్, అమెరికాలు నిరంతరం సన్నిహిత సమాలోచనలు జరుపుకొంటూ ఉండాలని బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్, అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ తమ రెండు లోజుల చర్చల పర్యవసానంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు గతరాత్రి వెలువడిన సంయుక్త ప్రకటనలో తెలుపబడింది.

ఐరోపా సమిష్టి విషణిలో బ్రిటన్ ప్రవేశం, స్వేచ్ఛా ప్రపంచ రక్షణకుపునాదిగా ఉన్న అట్లాంటిక్ కూటమి మరింత బలపడటానికి దోహదకారి అవుతుందని ఉభయులూ అంగీకరించారు.

ఐరోపా సమిష్టి విషణిలో బ్రిటన్ ప్రవేశించడం అట్లాంటిక్ కూటమి బలపడటానికి దోహదకారి అవుతుందని ఉభయులూ గుర్తించారు. ఈ అట్లాంటిక్‌కూటమి స్వేచ్ఛా ప్రపంచ రక్షణకు పునాదిగా వుండితీరాలి. ఏ ఆశయాలతో ఈ కూటమిని ఏర్పాటు చేయడం జరిగిందో, ఆ ఆశయాలకు కట్టుబడి కూటమిని బలపరుస్తూ ఉండటానికి, మానవజాతి సుఖశాంతులతో బ్రతకడానికి వీలుగా అంతర్జాతీయ ఉద్రిక్తతలను ఉపశమింపచేసే కృషి సాగించడానికి పరస్పర వైరుధ్యం ఏమీ లేదని నిక్సన్, హీత్‌ల ఏకాభిప్రాయానికి వచ్చారు."

భాగాలు ఇవి:

"సాయుధ బలాలన్ని తమ తమ భూభాగాలకు, భారత్, పాకిస్తాన్‌లలోని సమితి సైనిక పరిశీలక బృందం పర్యవేక్షణలో గల జమ్ము, కాశ్మీర్‌లోని యుద్ధవిరమణరేఖని గౌరవించే స్థావరాలకు ఉపసంహరింపుకొనేంతవరకు పోరాటం జరిగే ప్రాంతాలన్నింటిలోను సుస్థిరమైన యుద్ధ విరమణ, కాల్పుల విరమణ జరగాలని మండలి కోరుతున్నది.

"ఈ ఖండంలో పరిస్థితిని ఉద్రిక్తం చేసేని, అంతర్జాతీయ శాంతికి ముప్పు తెచ్చే చర్యలు తీసుకోరాదని సర్వదేశాలన్నింటిని కోరుతున్నది.

"ప్రాణ నష్టం జరగకుండా కాపాడాలని, 1949 జెనీవా ఒప్పందాలను పాటించాలని, గాయపడినవారు, వ్యాధిగ్రస్తులు, యుద్ధ ఖయిదీలు, పౌరజనాభా విషయంలో ఈ నిబంధనలను పూర్తిగా పాటించాలని కోరుతున్నది.

"శరణార్థులకు సహాయానికి, పునరావాసానికి, వారు భద్రంగా, హుందాగా తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్లేట్టు చేయడానికి అంతర్జాతీయంగా సహాయం అందజేయాలని, ఈ మేరకు సమితి ప్రధాన కార్యదర్శితో పూర్తిగా సహకరించాలని కోరుతున్నది.

"మానవతా సంబంధమైన సమస్యల పరిష్కారానికి తన వలుకుబడిని వినియోగించడానికి అవసరమైతే ఒక ప్రత్యేక ప్రతినిధిని ఏర్పాటు చేయడానికి సమితి ప్రధాన కార్యదర్శికి అధికారం ఇస్తున్నది.

"ఈ తీర్మానం అమలుకు సంబంధించిన పరిణామాలపై జాప్యం లేకుండా మండలికి తెలియ జేస్తూ ఉండాలని సమితి ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేస్తున్నది.

"ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఉండాలని నిర్ణయిస్తున్నది."

తీర్మానంపై వోటింగ్ అనంతరం చైనా ప్రతినిధి హాంగ్‌హువా మాట్లాడుతూ, తమ ప్రతినిధి వర్గం ఈ తీర్మానానికి అనుకూలంగా వోటుచేసినప్పటికీ, తప్పుచేయనివారు, తప్పు చేసినవారికి మధ్య తేడా చూపనందుకు, దురాక్రమణదారులెవరో, బాధితులెవరో గుర్తు పెట్టి చెప్పనందుకు ఈ తీర్మానంపట్ల తమ తీవ్రంగా అసంతృప్తి చెందుతున్నామని అన్నారు.

సోవియెట్ యూనియన్ మద్దతుతో పాకిస్తాన్‌పై దురాక్రమణను జరిపిన వారిని ఈ తీర్మానం ఖండించలేదని ఆయన అన్నారు.

"గత రెండు వారాలుగా మండలి స్తంభించిపోయి వున్నదని, సోషలిస్టు సామ్రాజ్యవాదులు, భారత్ విస్తరణకారులు, పట్టవగలా ఒక దేశాన్ని విన్నాభిన్నం చేయ గతిగినందుకు సంతోషంగా ఉన్నారని, కాని డాకా పతనం, వారి వోటమికి నాందికాగలదని" చైనాప్రతినిధి అన్నారు.

పాకిస్తాన్ ప్రజలు తమ వీరోచిత ప్రతిఘటనను మానుకోరని, సోషలిస్టు సామ్రాజ్యవాదులు, భారత విస్తరణవాదులు వారిని తరిమికొట్టలేరని, దురాక్రమణదారులు పొందిన ఫలితాలను వీరు అనుభవించగలరని చైనా ప్రతినిధి అన్నారు.

సోవియట్‌కూటమి తీర్మానంపై వోటింగ్‌లో పాల్గొనకపోవడంకు గల కారణాలను పోలిష్ ప్రతినిధి డిస్లాఫ్‌లుబ్జిజాక్ వివరిస్తూ, 1970 డిసెంబరు ఎన్నికల ప్రాతిపదికగా తూర్పు పాకిస్తాన్‌లో రాజకీయ పరివర్తనంసహా పెక్కు సమస్యలు ఇంకా పరిష్కారం కావలసి ఉన్నవని, తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితిని పరిష్కరించే సందర్భంలో భద్రతా మండలి ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని అన్నారు.

ఇటాలియన్ ప్రతినిధి పియరొవిస్కీ మాట్లాడుతూ ఉపఖండంలో మామూలు పరిస్థితి నెలకొల్పడానికి ఈ తీర్మానం ప్రథమ చర్య మాత్రమేనని అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి సర్ హోలిస్ క్రోప్ మాట్లాడుతూ, యుద్ధ విరమణ జరిగిన దరిమిలా ఇప్పుడు భారత, పాకిస్తాన్‌లు సుస్థిర శాంతి సాధనకు మార్గాలు కనుగొని, మానవతా భృక్పథంలో కూడిన చర్యలు తీసుకోగలవని ఆశిస్తున్నారు.

సోవియెట్ ప్రతినిధి జాకబ్ మాలిక్ లోగడ రష్యా చేసిన ప్రకటనలను పునరుద్ఘాటిస్తూ, తూర్పుబెంగాల్‌లో 1970 ఎన్నికల ఆధారంగా రాజకీయ పరిష్కారం కనుగొనాలని కోరారు.

నిదేశీ భూభాగం కబళించాలన్న దాంధ్ర భారత్‌కు ఎంత మాత్రం లేదని ఆయనస్పష్టం చేస్తూ, పాకిస్తాన్ కీలక అధ్యక్షుడు భుట్టో మత విషయక అంశాలను ప్రాధాన్యమివ్వకుండా, యుద్ధాన్ని ప్రేరేపించే దృష్టితో ప్రకటనలు చేయడం విచారకరమని, ఇది పాకిస్తాన్ అధ్యక్షుని చివరిమాట కాదని నేను ఆశిస్తానని ఆయన అన్నారు.

ప్రజల బాధలపట్ల పెకింగ్ గ్రుడ్డిగా వ్యవహరిస్తూ, సైగా ఉపఖండంలో ఉద్రిక్తతను అక్కడి ప్రజలను ప్రోత్సహిస్తున్నదని సోవియెట్ ప్రతినిధి అలోసిన్స్కీ, ఉపఖండంలో శాంతి పునరుద్ధరణకు సమగ్రమైన చర్యలు తీసుకోవలసినంతగా అర్థాదరం వ్యక్తంచేశారు.

యుద్ధ విరమణ అంశం పరోక్ష రూపంలో భద్రతా మండలిలో లోగడ ప్రస్తావింపబడగా, మండలి దానిని తిరస్కరించినదని, అందువల్ల ఇప్పుడు మండలి ఆమోదించిన తీర్మానంలో దానిని గురించిన ప్రస్తావన భావ్యము అని తాము ప్రస్తావించగోరుతున్నామని శ్రీ స్వరన్ సింగ్ అన్నారు.

తీర్మానం చివరలో యుద్ధ విరమణ జరిగినట్టు పేర్కొనబడిందని, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యుద్ధ విరమణకు తీసుకున్న చర్యను పాకిస్తాన్ ఆమోదించి, యుద్ధ విరమణ అమలు జరగడం సంతోషకరమని, సేనల ఉపసంహరణ సమస్య మాత్రమే కాక, సంఘర్షణకు దారి తీసిన ఇతర సమస్యలను కూడా పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి తగు ఏర్పాట్లు చేసుకొనేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని శ్రీ స్వరన్‌సింగ్ ప్రకటించారు.

బంగ్

ముజీబుర్ త్వరలో విడుదల; గృహ నిర్బంధం

— భుట్టో ప్రకటన

రావల్పిండి, డిసెంబర్ 22:

షేక్‌ముజిబుర్ రహ్మాన్‌ను జైలు నుంచి త్వరలో విడుదలచేసి, ఒక రకమైన గృహ నిర్బంధంలో ఉంచనున్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

శ్రీ భుట్టో ఇక్కడ విదేశీ పత్రికా ప్రతినిధులకు ఇచ్చిన విందులో మాట్లాడుతూ షేక్‌ముజిబుర్‌రెహ్మాన్ ఇంకా జైలులోనే వున్నారని అయితే ఆయనను త్వరలోనే విడుదల చేసి దేశంలో ఒక చోట ఒక విధమైన గృహ నిర్బంధంలో వుంచగలమని చెప్పారు.

ముజిబుర్ రెహ్మాన్ ఇప్పుడు ఎక్కడ వున్నదీ విడుదల అనంతరం ఆయనను ఎక్కడకు పంపేది వెల్లడించడానికి భుట్టో నిరాకరించారు.

పాకిస్తాన్‌జైలులో వున్న బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్‌రెహ్మాన్‌ను గురించి మొన్నటి నిర్బంధుల సమావేశంలో అధ్యక్షుడు భుట్టో నిర్బంధుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన సజీవుడేనని ధృవపరచారు. అయితే షేక్‌ను విడుదల చేయాలా లేదా అనే నిర్ణయానికి వచ్చే ముందు నా ప్రజలతో నేను మాట్లాడుకోవాలి అన్నారు. "షేక్ ముజిబుర్ పట్ల పశ్చిమ పాకిస్తాన్‌లో అంతమంది అభిప్రాయం లేదని మీకు తెలుసు కదా?" అని కూడా ఎదురు ప్రశ్నించారు.

యాహ్యాఖాన్ చేసిన దేశద్రోహం నేరానికి ఏమైనా శిక్ష తీసుకుంటారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు భుట్టో సూటిగా సమాధానమివ్వలేదు. కాగా మొన్న రిటైర్ అయిన మాజీ—అధ్యక్షుడు గృహ నిర్బంధంలో లేరు అని మాత్రం అన్నారు.

ముజిబుర్‌ను ఇటీవల పెకింగ్ పంపారా?

లండన్, డిసెంబరు 22 : పశ్చిమ పాకిస్తాన్‌లో జైలులో వున్న బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్ ప్రస్తుతం పెకింగ్‌లో వున్నారని లండన్‌లోని దౌత్య వర్గాలవారు నిన్న తెలియజేశారు.

ఈ ఆశ్చర్యకరమైన పరిణామానికి, చైనా అనుకూలుడైన పాక్ అధ్యక్షుడు భుట్టో త్వరలో పెకింగ్ వెళ్లడానికి సంబంధం కలదని ఈవెనింగ్ స్టాండర్డ్ పత్రిక తెలిపింది.

గత గురువారంనాడు ఢాకా నగరం పతనం కావడానికి ముందు పశ్చిమ పాక్‌లోని జైలులో నిర్బంధించబడివున్న ముజిబుర్ రెహ్మాన్‌ను మొదటిసారి పెకింగ్ తీసుకువెళ్లారని లండన్‌లోని దౌత్యవర్గాలు తెలిపినట్లు శుక్రవారం వ్రాసింది.

భుట్టో నిన్న పత్రికా గోష్ఠిలో చేసిన ప్రకటనకు, మేము పంపిన వార్తలకు సంబంధంలేదు. షేక్ ముజిబుర్ రెహ్మాన్ ఇంకా జైలులోనే వున్నారని ఆయన చెప్పారని భుట్టో మొన్న రావల్పిండిలో పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ముజిబుర్‌ను విడుదల చేసే విషయమై తాను పాక్ ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటానని భుట్టో అన్నారు.

పాకిస్తాన్ సమైక్యతను కాపాడేటటువంటి పరిష్కారాన్ని ముజిబుర్ రెహ్మాన్ అంగీకరించేటట్లు చైనా నాయకులు ఆయనను ఒప్పించగలరని భుట్టో ఆశిస్తున్నట్లు ఈవెనింగ్ స్టాండర్డ్ పత్రిక పేర్కొన్నది.

—:o:—

భారత్‌కు తిరిగి జపాన్ సహాయం

జపాన్ విదేశా[illegible]

టోక్[illegible]

భిత[illegible]

నిర్దిష్ట పథకంలేని భుట్టో ప్రసంగం

ఢిల్లీలో రాజకీయ పరిశీలకులవ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : పాక్ అధ్యక్షుడు భుట్టో తనదేశం ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాలు ఏవీ చెప్పలేదని ఆయన మొన్న చేసిన ప్రసంగంపై ఢిల్లీలో రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

ఆయన ప్రసంగాన్ని బట్టి నిర్దిష్టమైన పథకం ఏదీ వున్నట్లు కనిపించడం లేదన్నారు.

పాక్ ప్రజలలో దెబ్బతిన్న నైతికస్థాయిని పునరుద్ధరించడానికి భుట్టో ప్రసంగించినట్లుగా వున్నదని పరిశీలకులు అన్నారు.

భుట్టో ప్రసంగం పాక్ ప్రజలకు క మాత్రమే చెప్పుకుంటున్నా దేశంలో కలదని పైగా గంటసేపు చేసిన ప్రసంగంలో దాదాపు తొమ్మిది నిర్మ తన నిజాయితీ గురించి చెప్పుకున్నారని, ఒక దేశానికి అధినేతగా వున్న వ్యక్తి ఈ విధంగా చెప్పడం విచిత్రమైన విషయమని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానించారు.

—:o:—

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య రాకపోకలు

పాస్‌పోర్ట్ పద్ధతి అమలు : తాజుద్దీన్ ప్రకటన

ముజిబ్‌నగర్, డిసెంబరు 22 : భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య రాకపోకలు జరిపే వారికొసం పాస్‌పోర్టు పద్ధతి ప్రవేశపెట్టినట్లు బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహ్మద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

పాస్ పోర్టు పద్ధతివున్నా రాకపోకల నిబంధనలు బాగా సడలించబడతాయని, అవాంఛనీయమైన వ్యక్తుల చర్యలు నివారించడమే తమ ఉద్దేశమని, కస్టమ్స్ అధికారులు చెక్‌పోస్టులవద్ద తనిఖీ చేయడం కూడా వుంటుందని ఆయన తెలిపారు.

ఇటీవలి యుద్ధంలో కరాచీలోను, కైబర్‌పూర్ (ఉత్తర సింధు)లోను గల పెట్రో—కెమికల్ పారిశ్రామిక కేంద్రాలపై భారత విమానాలు బాంబులు వేశాయి. కైబర్‌పూర్‌లోని నూయిగాస్ ఫ్యాక్టరీ (చిత్రంలో బాగా ఎడమవైపు) తగులబడుతున్న దృశ్యం. చిత్రంలోని నల్లటి ప్రాంతం ఆ మంటల నుంచి పొగ.

మృతవీరుల సతీమణుల త్యాగం

జైపూర్, డిసెంబరు 22 : రాజస్థాన్ యుద్ధ రంగంలో మరణించిన ఒక మేజర్ భార్య, ఒక జవాన్ భార్య తమకు రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన చెరి వెయ్యి రూపాయలను రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

జవ్‌జనుజిల్లా ఘుమ్‌లోని గ్రామంలో వారికి ఆ డబ్బు ఇవ్వడానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ హర్‌దేవ్ జోషి రాగా వారు ఆ డబ్బు తీసుకొనడానికి నిరాకరించారు. వారు పేర్లు ఇవి : శ్రీమతి రజియా బేగం, శ్రీమతి ముంతాజ్‌బాను.

మేజర్ ఎం. హెచ్. ఖాన్ శ్రీమతి రజియాబేగం దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. జవాన్ జఫర్ అలీ పిడాది కిందటనే ముంతాజ్ భానును పెళ్లాడారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : భారతీయ విమానాలు యిటీవల జరిగిన పోరులో పాకిస్తాన్ పౌర ప్రాంతాలపై బుద్ధి పూర్వకంగా దాడి చేసినవని పాకిస్తాన్ చేసిన ఆరోపణను నిన్న చైనా కూడా చేసింది.

ప్రజలను అత్యధిక సంఖ్యలో చంపడానికి వీలు కలిగించే ప్రాంతాలను భారత విమానాలు బుద్ధి పూర్వకంగా ఎన్నుకున్నవని న్యూచైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

పాక్ ఉపాధ్యక్షునిగా నూరుల్ అమీన్ నియామకం

విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శిగా అజీజ్ అహ్మద్ : ప్రభుత్వంలో పొదుపు చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ ఏ. భుట్టో నిన్న తూర్పు పాకిస్తాన్ మితవాద పక్షాల ఐక్య సంఘటన నాయకుడైన శ్రీ నూరుల్ అమీన్‌ను పాకిస్తాన్ ఉపాధ్యక్షునిగా నియమించారు.

అమీన్ వయస్సు 78 సంవత్సరాలు. ఈయన నిన్న సాయంత్రం ప్రమాణ స్వీకారం చేస్తారు.

అమెరికాలో లోగడ పాక్ రాయబారిగానూ, భుట్టో విదేశాంగ మంత్రిగా వున్నప్పుడు విదేశాంగ శాఖ కార్యదర్శిగాను పనిచేసిన శ్రీ అజీజ్ అహ్మద్‌ను ఇప్పుడు పాక్ విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

భుట్టో విదేశాంగ, రక్షణ మంత్రిత్వశాఖలు నిర్వహిస్తారు.

మొన్న రాజీనామా చేసిన షరీఫుద్దీన్ పీర్జాదా స్థానంలో యూహ్యాఖాన్‌ఖాన్‌ను అటార్నీ జనరల్‌గా నియమించారు.

భుట్టో నిన్న పంజాబ్, సింధు, సరిహద్దు రాష్ట్రాల గవర్నర్లను, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కలుసుకుని చర్చలు జరిపారు.

పాక్ పౌరులెవ్వరూ ఎలాంటి పరిస్థితిలోను భారత్‌కు వెళ్లరాదని పాక్ ప్రభుత్వం ఆంక్షలు విధించినట్లు రాయిటర్ వార్తా సంస్థ వెల్లడించింది.

ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు మాత్రమే దేశాన్ని విడిచి వెళ్లడానికి అనుమతిస్తారు.

భుట్టో తమ దేశంలో కొన్ని సౌకర్యాల చర్యలు తీసుకోగలరని భావించబడుతున్నది. భుట్టో జీతం తీసుకోకుండానే పని చేస్తారట. మంత్రులు, ప్రభుత్వ అధికారులు, గవర్నర్లు ప్రభుత్వ వనుల నిర్వహణలో విమానాలలో ఆరాటిస్తే తరగతిలోనే ప్రయాణం చేయాలి.

భుట్టో మొన్న రాత్రి రేడియో ప్రసంగం చేసిన తర్వాత పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ భారత్ తమ దేశంలో సగ భాగాన్ని ఆక్రమించినదని ఆరోపించారు.

భారత్ తన ఆధిపత్యాన్ని పాకిస్తాన్‌పై రుద్ద దలచితే ఇంటింటికీ పోరాటం జరుగుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని భుట్టో భారత్‌ను బెదరించారు.

బలప్రయోగంతో పరిష్కారాన్ని రుద్ద దలచితే చావదానికైనా సిద్ధపడతాముగాని ఆపరిష్కారాన్ని అంగీకరించబోమని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ దూతపై ఇండొనీసియాలో ఆంక్షలు

జకర్తా, డిసెంబరు 22 : బంగ్లాదేశ్ సంచార రాయబారి శ్రీ కె. కె. నన్ని కార్యకలాపాలను పరిమితం చేయడానికి ఇండోనీసియా ప్రభుత్వం నిన్న కొన్ని చర్యలు గైకొన్నది.

శ్రీ నన్ని పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగించకుండా పోలీసులు నిరోధించారు.

పాకిస్తాన్ రాయబార కార్యాలయం మాజీ వాణిజ్య సలహాదారు శ్రీ ఎ. ఎస్. షంషాద్ మాన్ నివాసం చుట్టూ పోలీసు గస్తీ ఏర్పాటు చేయబడింది. ఈ భవనంలోనే శ్రీ నన్ని పత్రికా విలేకరులను కలుసుకోవలసి వుంది. విలేకరులు ఆ భవనంలోకి పోకుండా పోలీసులు నిరోధించారు.

ఫిలిప్పీన్స్‌లో రాయబారిగా పని చేసిన శ్రీ [illegible] ఈ ఏడాది తమ విదేశీయతను బంగ్లాదేశ్ [illegible] మార్చుకున్నారు. బంగ్లాదేశ్ గుర్తింపు ఆగ్నేయ ఆసియాలో పర్యటిస్తూ [illegible] గారంనాడు ఆయన యిక్కడకువచ్చారు.

బంగ్లాదేశ్ పార్లమెంటు త్వరలో సమావేశం

ప్రధాని తాజుద్దీన్ వెల్లడి : రాజ్యాంగాన్ని రూపొందించడానికి సన్నాహాలు

ముజిబ్‌నగర్, డిసెంబరు 22 : బంగ్లాదేశ్ ప్రభుత్వం ఢాకానుంచి పని చేయడం రేపటి నుంచి ప్రారంభిస్తు[illegible] అధ్యక్షుడు [illegible] పని ప్రతిపాదనను తమ ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఆయన చెప్పారు.

మరో ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, [illegible]దానిగాను, పార్టీ ప్రధాన కార్యదర్శిగాను [illegible]గే విషయమై తమ పార్టీ అయిన అవామీ [illegible]యించవలసి ఉన్నదనీ ప్రధానమంత్రి [illegible]త్యజించి, పార్టీని పటిష్టం చేయడానికి [illegible]నియోగించ లని తమ పార్టీ [illegible] ప్రధాని పదవిని వదలు[illegible]తరం యేమీ లేద[illegible]

[illegible]శేకంగా పాకి[illegible] కార్య[illegible] తగిన[illegible]

[illegible]కారసాగుకు [illegible]క్షలు గ్రాంటు [illegible]వంతులైన [illegible]పిణి

[illegible]క్రమాన్ని దీనివల్ల లాభం పొందే[illegible]లనీ ఆయన అన్నారు.

సమస్య పరిష్కారానికి వివిధ [illegible] వెంకటరత్నంవివరిస్తూసుమారు 600 మంది వరకు అగ్రికల్చ[illegible] మేట్లు నియమించబడడానికి [illegible]ర ప్రతిపదిక పై సాగుకు పది [illegible]స్తీర్ణం గల భూమిని సేకరిస్తే [illegible]ష్టం రు. 20 లక్షలు గ్రాంటు [illegible]డించారు.

[illegible]లో పశుగణాభివృద్ధికి కృత్రిమ [illegible] నెలకొల్పవలసినదిగా మంత్రి [illegible] విషయంలో తాము సహాయం [illegible]సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. [illegible]వు చెప్పారు. (స్వ. వి.)

లారీ ప్రమాదంలో నలుగురి మృతి

శ్రీశైలం సమీపంలో దుర్ఘటన

కర్నూలు, డిసెంబరు 22 : శ్రీశైలం జలాశయపు వద్దకు వెడుతున్న లారీ లోయలో పడిన ఫలితంగా డ్రైవరు సహా నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరి ముగ్గురికి తీవ్రంగా గాయాలు కాగా వారిని శ్రీశైలం ఆసుపత్రిలో చేర్చారు. ఇక్కడకు 125 మైళ్ళదూరంలో ఆ ప్రమాదం జరిగింది. ఇనుపసామానులు వేసుకుని ఆ లారీ ఆనకట్టకు వెడుతూ మలుపు తిరుగుతుండగా ప్రమాదం జరిగింది. పోలీసు సూపరింటెండెంటు ప్రమాదస్థలికి వెళ్ళారు. (స్వ.వి.)

తప్పుడు తూకాలు కొలతల వాడకం

ఇద్దరు వ్యక్తులకు జరిమానా

విజయవాడ, డిసెంబరు 22: 3వ అదనపు జ్యూడిషల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి అక్రమమైన, స్టాంపు లేని తూనగు తూకాలు, కొలతలు వాడుతున్న యిద్దరు వర్తకులకు ఒకరికి రు. 300 లు, మరొకరికి రు. 200లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించక పోతే ఒక్కొక్కరు 4 వారాల జైలు శిక్ష అనుభవించాలి.

పాక్ కొత్త నాయకుల ధోరణి మారేవరకు బాంబ్ అప్రమత్తత

ఏర్ మార్షల్ లాల్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 21: భారతవైమానిక దళాధిపతి ఏర్ వీక్‌మార్షల్ పి. సి. లాల్ నిన్న ఇక్కడికి సమీపంలోనిహిండన్ వైమానిక దళ స్థావరంలో యీ దళం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాకిస్తాన్ కొత్త నాయకులు చేస్తున్న యుద్ధం విరిరింపులను ప్రస్తావించి ఈ పరిస్థితి మారే వరకు భారత దేశం యుద్ధ అప్రమత్తతతో ఉండవలసి వున్నదని చెప్పారు.

ఆయన శ్రీ భుట్టోను ప్రస్తావించకుండా ఇలా అన్నారు: పాకిస్తాన్‌లో సైనిక పాలకులను గెంటి వేసినా, కొత్త నాయకులు మన పై యుద్ధం విరిరింపులను కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితిమారకుండా ఉన్నంత కాలం మనం యుద్ధ అప్రమత్తతతో ఉండాలి.

మన సైనిక, నౌకా, వైమానిక దళాలు కలిసికట్టుగా పని చేశాయి. భారత ప్రజలందరికీ అండగా ఉన్నారు. ఈ పనైక్యతయే మనకు విజయాన్ని తెచ్చింది.

పాక్‌కు ఇకనుంచి చైనా మద్దతు పెరుగుదల

భుట్టో అధికారంలోకి వచ్చిన ఫలితం

పెకింగ్, డిసెంబరు 22: జుల్‌ఫికర్‌అలీ భుట్టో పాకిస్తాన్‌లో అధికారాన్ని చేపట్టడం వల్ల పాక్‌కు చైనా నుంచి రాజకీయ మద్దతు మరింతగా పెరుగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

గత యేడాదిలో యూహ్యాఖాన్ పెకింగ్ వెళ్లినప్పుడు పొందిన స్వాగతంతోపోల్చితే భుట్టో గత నెలలో పెకింగ్ వెళ్లినప్పుడు అభించిన స్వాగతం తక్కువ స్థాయిలోనే వున్నది.

కాని లోగడ అయూబ్‌ఖాన్ ప్రభుత్వంలో భుట్టో విదేశాంగమంత్రిగా వున్నప్పుడు చైనా—పాకిస్తాన్‌ల మధ్య మైత్రికి ప్రధాన పాత్ర నిర్వహించారని ఇక్కడి వారు భావిస్తున్నారు.

సైగా పీపుల్స్ పార్టీ నాయకుడుగా భుట్టో ఇప్పుడు పాక్ అధ్యక్ష పదవిలోకి వచ్చినందున యూహ్యాఖాన్ ఎలా కాక, ప్రజలవిశ్వాసం పొందగలిగేటట్లు దేశంలో కొన్ని అభ్యుదయకరమైన చర్యలు తీసుకోగలరని భావిస్తున్నారు.

తూర్పు పాకిస్తాన్ సమస్య పరిష్కారంలో తన పూర్తి సహకారం వుంటుందని భుట్టోకు చైనా హామీ యిచ్చింది.

చైనా ప్రధాని చౌఎన్‌లై నాలుగు లోతైన క్రితం ఒక ప్రకటనలో పాకిస్తాన్‌కుతమ మద్దతు కలదని పునరుద్ఘాటించారు.

భుట్టో నాయకత్వం : వలీఖాన్ మద్దతు

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : 14 సంవత్సరాల తరువాత పాకిస్తాన్‌కు ప్రజా ప్రతినిధి ఒకరు అధ్యక్షుడు కావడం పట్ల జాతీయ అవామీ పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ సంతృప్తి ప్రకటించారని పాకిస్తాన్ రేడియో నిన్న వెల్లడించింది.

పాకిస్తాన్‌లో నిజమైన ప్రజాస్వామ్యాన్ని తీసుకు రావడానికి ప్రయత్నించే ఏ ప్రభుత్వానికైనా, ఏ పార్టీకిగాని తమ పార్టీ మద్దతు ఇవ్వగలదని వలీఖాన్ పెషావర్‌లో నిన్న ఒక ప్రకటనలో హామీ యిచ్చారు.

యుద్ధానికి ముందు యూహ్యాఖాన్ జాతీయ అవామీ పార్టీని నిషేధించారు. భుట్టో మొన్న అధ్యక్ష పదవిని స్వీకరించగానే ఈ నిషేధాన్ని తొలగించారు.

ఢాకాలో క్రమంగా మామూలు పరిస్థితి

ఢాకా, డిసెంబరు 22: ఢాకా పట్టణం క్రమంగా మామూలు పరిస్థితిలోకి వస్తున్నది. బాంబులవల్ల పాడయిన విమాన శ్రయం, ఆ మేమ వీధులు, గృహాలు మరమ్మతులు చేస్తున్నారు.

వీధులలో రిక్షాలు, మోటారు వాహనాలు మామూలుగా తిరుగుతున్నాయి. పట్టణంలోని రోడ్లలో చెల్లా యూనిఫారంలోని పోలీసులు ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నారు. ఢాకా ప్రభుత్వ కార్యాలయాలను తెరవడం, కొద్ది రోజులలో కార్యాలయాలన్నీ పూర్తి స్థాయిలో పని చేస్తాయి.



ఏఇఐ డీలర్ల జాబితా (మోటర్లు & పంపులకు)

ఆంధ్రప్రదేశ్ :— నాళం రాజారావు, రాజమండ్రి * శేఖర్ & కంపెనీ, కాన్వెంటు వీధి, విజయవాడ * సుందరరాజులు & కో., గాంధీనగర్, నెల్లూరు * జనతా ఇంజినీరింగ్ కో, నెల్లూరు * వీనస్ & కో, హైరోడ్, చిత్తూరు * గోవర్ధన్ ట్రేడర్స్, హైరోడ్, చిత్తూరు * ది యునైటెడ్ ఏజన్సీస్, మదనపల్లి * రవి అగ్రికల్చరల్ ట్రేడర్స్, పెద్దపేట రోడ్, కడప * శ్రీ రామ మోటార్స్ & జనరల్ స్టోర్స్, గాంధీబజార్, అనంతపూరు * గోపాల్ ఎలెక్ట్రికల్స్, [illegible] రోడ్, అనంతపూర్ * జొన్న ఎలెక్ట్రికల్స్ & కో, మెయిన్ రోడ్, కదిరి * వెంకటస్వామి కార్పొరేషన్, కళ్యాణదుర్గం * డి. వీ. సత్యనారాయణ & బ్రదర్స్, హిందుపూర్ * మహేష్ ఇంజినీరింగ్, ఆదోని * మల్లికార్జున్ ఏజన్సీస్, ఎమ్మిగనూరు * శ్రీ కుసుమ హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ కో, ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్ * గణేష్ ఎలెక్ట్రికల్స్ & మెషినరీ స్టోర్సు, కుప్పం.

ఆరోగ్యంగా వుండేం
దుకుమార్గదర్శకులు
డా రాయ్
(Govt. Regd.)
పెక్స్ స్పెషలిస్ట్
(గుప్త రోగ నివారణనిపుణులు) సంప్ర
దింపు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

25 వ డ్రా
రాజస్థాన్ స్టేట్ లాటరీస్
కోటా వారి డ్రా నిలిపివేయ
డ్రా తేది: 19-12-1971
2 వారపు బహుమతులు ఒక్కొక్కటి
రు. 5000/- A373340 B192866
1 వ బహుమతి రు. 4,000/-
A 212146.
రు. 500 నంబరు 9 బహుమతులు
B 200582 C 240723 D 141866
H 281119 F 494567 G 165531
H 288991 J 191621 K 033928
ఇతర సీరీస్‌లోనివి పై నెంబర్లకు ఒక్కొక్కటికి
రు. 80 నంబరు 90 కన్సోలేషన్ ప్రైజులు
జైశ్వర్ స్మాల్ సేవింగ్స్ &
సేల్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

"అసలు ఈ పేర్లలో వాకు నమ్మకం లేదండి...మన పేర్లు
మరుగు పెట్టుకున్నామా? ఎవరికి మీపేరు చూపుదూ!
వారికిచ్చు! అప్పుడు మా లావణ్యాన్ని అందాన్ని మీరు
పుట్టినప్పుడే మా తల్లిదండ్రులు చూడగలిగివుండే మీరు ఏ
మన్మథుడో, మరుడో అని పేరు పెట్టుదురు..."
ఈ లావణ్యవతి, ఈ పెద్దమనిషి "చెట్టిలి కాపురం"లో
చూడండి!
అద్భుత చిత్రము—
చెట్టిలికాపురం
రచయిత: కె. విశ్వనాథ్ బి.ఎ.
తీసినవారు

రాజమండ్రి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్
లిమిటెడ్, రాజమండ్రి
మేము నెం 40 రు వడుగు నూలునే కాక ప్రసిద్ధమైన సూడాన్
ప్రత్తితో నెం 60 రు వడుగు నూలుమకూడ అత్యంత నాణ్యముగా
తయారు చేయుచున్నామని తెలుపుటకు సంతోషించుచున్నాము.
బి.ఎస్.ఆర్. మోహన్‌రావు
మనేజింగ్ డైరెక్టర్.
ఘనుమర్రి వీరభద్రరావు
డైరెక్టర్.



కలరా
చిహ్నములున్నట్లు మీకు
స్వల్పమాత్రం సందేహం కలి
గినా వెంటనే ఆ భయం
కర వ్యాధిని అరికట్టేందుకు
కలరా డ్రాప్స్
ఉపయోగించండి.
శిశువులు అందరివద్ద లభించును
—: ఉత్పత్తిదారులు :—
హైదరాబాద్ కెమికల్ &
ఫార్మక్యూటికల్ వర్క్స్
లిమిటెడ్
అమీర్‌పేట్, హైదరాబాద్.

ఇదిగో ఒక నిరపాయమైన తలనొప్పి బిళ్ళ!

అవేదన్®
ఆశ్చర్యకరమైన ఎపెక్ గలది
(ఎస్-అసిటిల్-పి-అమినోఫెనాల్)

తలనొప్పి నివారణ వేనుకొనులకు భయపడి మీరు ఎన్ని పార్లు తలనొప్పిని ఎక్కువ సేపే అనుభవించేరు?
అవేదన్ మీ తలనొప్పికి విరపాయమైనది. ఎందుకంటే, దానిలో ఆశ్చర్యకరమైన ఎపెక్ ఉంది.
ఆశ్చర్యకరమైన ఎపెక్‌గల అవేదన్ తలనొప్పి, జలుబు పూలకు విరపాయమైన, విశ్వసనీయమైన ఉపశమనమును కలిగిస్తుంది.

SARABHAI CHEMICALS
Shilpi HPMA 47/70 TEL

భారత్ పాక్ యుద్ధంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రదర్శించిన మహత్తర సామర్థ్యం, రాజకీయదక్షత, దృఢత్వప్రజ్ఞ, దృఢసంకల్పం, కార్యదీక్ష, సాహసం కొని యాడుతూ ఆమెను అభినందించడానికి డిసెంబరు18 న పార్లమెంటు సెంట్రల్‌హాలులో జరిగిన పార్లమెంటుసభ్యుల సమావేశం

కనీసం 280 మంది బంగ్లా మేధావుల హత్య

భారత సేనకు లొంగిపోయే ముందు పాకిస్తానీ సైనికుల కిరాతక చర్య

ముజిబ్‌నగర్, డిసెంబరు 22 : డిసెంబరు 16వ తేదీన బంగ్లాదేశ్‌లో పాకిస్తానీ సైనికులు భారతదళాలకు లొంగిపోయేముందు రెండు రోజులపాటు కనీసం 280మంది బంగ్లాదేశ్ మేధావులను హత్యచేసినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రుహుల్ ఖుద్దూస్ చెప్పినట్లు ఆకాశవాణి తెల్పింది.

డిసెంబరు 14, 15 తేదీలలో పాకిస్తాన్ సైనికులు నిర్ణీత కార్యక్రమానుసారం బంగ్లాదేశ్‌లోని పెద్ద పట్టణాలన్నింటిలోనూ ఈ హత్యాకాండ కొనసాగించారని శ్రీఖుద్దూస్ విన్న యిక్కడ పత్రికా విలేఖరులకుచెప్పారు.

బంగ్లాదేశ్‌లోని మిగతా పట్టణాలన్నిటి కంటే రాజధాని నగరమైన ఢాకా లోనే ఈ హత్యాకాండ ఎక్కువగా జరిగింది. ఢాకా నగరంలో 140 మంది మేధావులు హత్య గావించబడ్డారు.

ఈ హత్యాకాండ ఒక పథకం ప్రకారం జరిగిందనీ, పాకిస్తాన్ సైనికులు ఇందు నిమిత్తం ఢాకా శివార్లలోనిమహమ్మద్‌పూర్‌లో గల వ్యాయామశిక్షణసంస్థలో ఒకనిర్బంధ శిబిరాన్ని ఏర్పాటు చేశారనీ శ్రీ ఖుద్దూస్ తెల్పారు.

మాజీ తూర్పు పాకిస్తాన్ గవర్నర్ సైనిక సలహాదారు మేజర్ జనరల్ రావు ఫర్మాన్‌అలీ, బ్రిగేడియర్ బషీర్‌ల ఆదేశాలపై ఒక కర్నల్ నాయత్వాన పాకిస్తానీ సైనికులు ఢాకా నగరంలోనూ, శివారు ప్రాంతాలలోనూ తిరిగి డాక్టర్లను, ఇంజనీర్లను, ప్రొఫెసర్లను, జర్నలిస్టులను ఇళ్ళలోంచి బయటకు లాగి చంపారని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ సైనికులు ఖుల్నా, సిల్హెట్‌లలో యాభై హత్యలు చొప్పున, బ్రాహ్మణబారియాలో 40 హత్యలు జరిపారు.

బంగ్లాదేశ్ గురింపుపై బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

ప్రధానమంత్రి ఎడ్వర్డ్ హీత్ వివరణ

హామిల్టన్, డిసెంబరు 22 : బంగాలీల పరిపాలనా యంత్రాంగం యావత్తు బంగ్లాదేశ్‌ను పరిపాలిస్తున్నది అన్న నమ్మకం కుదిరే వరకు బ్రిటిష్ దేశం బంగ్లాదేశం ప్రతిపత్తిని గుర్తించజాలదని బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ ఎడ్వర్డ్‌హీత్ ప్రకటించారు.

అమెరికా అధ్యక్షులు శ్రీ రిచర్డ్‌నిక్సన్‌తో సమావేశమై చర్చలు ముగించిన తరువాత పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ హీత్ భారత్‌పై నిందారోపణలు చేయటానికి నిరాకరించారు. అమెరికన్ జర్నలిస్టులు పలువురు యిటీవల యుద్ధంలో భారత్‌దే పైచేయి, రష్యా ప్రేరణతో భారత్ యీ యుద్ధానికి దిగింది అనిపించాలనే ప్రయత్నం తమ ప్రశ్నల ద్వారాచేశారు. కాని అట్టి ప్రశ్నలన్నిటికీ సమధానం చెప్పటానికి శ్రీ ఎడ్వర్డ్‌హీత్ నిరాకరించారు భారత్ పాకిస్తాన్ సంబంధాలపై సమితిలో బ్రిటిష్ అమెరికా దేశాలు అనుసరిస్తూ వచ్చిన విధానాల పన్నాగంలో గల విభేధాలు గత చరిత్రలయిపోతాయి అని వాటిని వెలికి తీస్తే తీయడంకన్నా ఉపఖండంలో గల ప్రజల సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరించాలి అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌పై బ్రిటన్ యింతవరకు యేటువంటి నిర్ణయం తీసుకోలేదు అని ప్రకటిస్తూ శ్రీ హీత్ అమెరికాకూడా యింతవరకు యీ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదో తమకు పూర్తిగా తెలుసును అన్నారు. మేము యీ విషయంలో ఒకరితో ఒకరం సంప్రదించుకుంటూ వుంటాము" అని కూడా ఆయన అన్నారు.

వార్సాలో పాకిస్తాన్ రాయబారి బంగ్లాదేశ్‌కు విధేయత

వార్సా, డిసెంబరు 22 : పోలెండ్‌లోని పాకిస్తాన్ రాయబారి శ్రీ అబుల్ ఫయిజ్ బషీరుల్ ఆలమ్ నిన్న తమ నివాస భవనంపై బంగ్లాదేశ్ పతాకాన్ని ఎగురవేసి, బంగ్లా ప్రభుత్వం పట్ల తమ విధేయత ప్రకటించారు.

తాజిక వార్సాలో బంగ్లాదేశ్ రాయబారిగా వ్యవహరిస్తానని ఆయన పత్రికల వారితో చెప్పారు.

ఈయన బెంగాలీ జాతీయుడు. వీరు వార్సా రావడానికి ముందు పెకింగ్‌లో పాక్ రాయబారిగా పని చేశారు.

ముక్తివాహిని విద్యార్థి నాయకుని అరెస్టు

ప్రతీకార చర్యలకు దిగిన ఫలితంగా భారత సైన్యం చర్య

ఢాకా, డిసెంబరు 22: ముక్తివాహిని" నాయకుడు విద్యార్థి నాయకుడు అయినబాదిర్ సిద్దికీని తనంతట తాను గా ప్రతీకార చర్యలకు దిగిన నేరం పై భారత సైన్యం అరెస్టు చేసింది.

ఈ సంగతి ప్రకటించిన దళవాయి లెఫ్టినెంట్‌జనరల్ నగత్‌సింగ్ ఆల్బరికి ప్రతీకార చర్యలకు దిగిన అందరి విషయంలోను యిదే విధంగా చేయటం జరుగుతుందన్నారు.

శ్రీ సిద్దికీ నలుగురిని లూటీ చేసి స్త్రీలను ఎత్తుకు పోడానికి ప్రయత్నం చేయగా వారిని ఢాకా స్టేడియంలో కాల్చివేసిన సంఘటనకు నాయకత్వం వహించాడు.

యుద్ధ సమయంలో భారతవిమానవాహకనౌక విక్రాంత్‌కు చెందిన విమానం చిరేవుపై బాంబులు ప్రయోగిస్తున్న దృశ్యం.

తన ప్రభుత్వానికి ప్రజల మన్ననలు పొందడానికి భుట్టో తంటాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : పాకిస్తాన్‌లో గత వారం కలిగిన ఆకస్మిక పరిణామాల పరితంగా అనూహ్యంగా అధ్యక్షపదవిలోకి వచ్చిన శ్రీ జుల్‌ఫికర్ అలీ భుట్టో, సైనిక ముఠాకు వ్యతిరేకంగా ప్రస్తుతం దేశంలో రావడమన్న దోరణిని పూర్తిగా వినియోగించుకునే ప్రయత్నంలో ప్రజాభిమానం చూరగొనేందుకు, తన ప్రభుత్వానికి సోషలిస్టు పంథాగు పోవేందుకు విన్న పెక్కు చర్యలను ప్రకటించారు.

విద్యార్థులు, రైతులు కార్మికులపై సైనిక వ్యాయ స్థానాల వివారణలో ఉన్న కేసులన్నిటినీ తక్షణం ఉపసంహరించవలసిందిగా కొత్త అధ్యక్షుడు ఉత్తర్వు చేశారు. శిక్షలను యావజ్జీవ కైదుశిక్షగా అవినీతి మొదలైన నేరాలు కొరడాలతో కొట్టే పద్ధతిని రద్దు రాజ్యాధినేతగా శ్రీ భుట్టో కొనకుండా పనిచేస్తారు. ఆయన అధికారులు, గవర్నర్లు ప్రభుత్వ నిర్వహణకు విమానాలలో టూరిస్ట్ క్లాస్‌లో ప్రయాణం సరుకుల దొంగ రవాణా నిల్వలను, అక్రమ లాభార్జనను దుకు కూడా కొత్త అధ్యక్షుడు పైన చర్యలు ప్రకటించారు. లపై కొత్త ఆంక్షలు పాకిస్తానీలు భారతదేశం నిషేధం విధించారు. లోనూ పాకిస్తానీ పౌరులు వెళ్లనివ్వ రాదు అని పాకిస్తాన్ ప్రకటించినట్లు రాయిటర్ తెల్పింది.

Printed and Published for NageswaraRao Estates Pr vate Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada—3
Editor : S. Sambhu Prasad.
Phone: Vijayawada 5667&5226

ఆకాశవాణి

శుక్రవారం, డిసెంబరు 24

హైదరాబాద్-ఎ
(405.4 మీ)
విశాఖపట్నం (322.6 మీ)
కడప (333.3 మీ)
సా. 5.30 నుండి రా. 10.30 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళ ధ్వని 6.10 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 7.04 కార్యక్రమ వివరణ 7.15 గాంధి మార్గము 7.25 సంకీర్తనం
మ. 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.30 తరుణి మండలి
సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 చిత్రసీమ 8.00 స్వీయకవిత: దాశరథి 11.00 జనగణమన.

హైదరాబాద్-బి
(217.4 మీ)
ఉ. 6.30 వందేమాతరం 7.05 రేడియో కళాశాల 7.50 ముఖాముఖి నవలారచయిత సి. ఆనందారామంతో పరిచయం 8.20 చిత్రసీమ 8.35 ఫిల్మిగానే
మ. 2.20 ఫిల్మిగానే
సా. 5.30 సుగంధసంగీత 5.45 ఫిల్మిగానే 6.40 ప్రశ్నావళి 7.05 లలితసంగీతం 7.20 చిత్రసీమ 8.35 సుగంధసంగీత 9.00 ఫిల్మిగానే 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)
విశాఖపట్నం (322.6 మీ)
ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలం పనులు 7.15 గాంధి మార్గము
మ. 11.45 చిత్రతరంగిణి 12.05 సంగీతం 12.40 కార్మికుల కార్యక్రమము 1.20 చిత్రతరంగిణి 1.30 తరుణిమండలి
సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పద్యపఠనం 6.30 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 భారతభారతి 11.00 జనగణమన.

మద్రాస్-ఎ
(416.7 మీ)
ఉ. 5.55 వందేమాతరం 6.04 గోధూళి 6.35 గాంధి అంజలి 7.25 వళ్లువర్ వాక్కు 9.04 చిత్రగానం
మ. 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.50 పెల్లిపై 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం
సా. 5.00 వాద్యసంగీతం 5.30 కార్మికుల కార్యక్రమము 7.25 నాడోడికై 8.30 నాటిక 9.15 హిందూస్థానీ సంగీతం 9.30 సంగీతోత్సవం 11.04 జనగణమన.